# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






సంపుటి:13 | సంచిక:187 | శుక్రవారం | నవంబర్ 29, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana


# ఖాకీ-చులాటలో.. ఖద్దరు..




ఖాఖీలపై
ఉన్న కరుణ
కాటికి చేరదా
..

ఇదేనా వీరి
రాజ్యాంగ
స్ఫూర్తి..

మూడు సింహాలు
తగిలించుకునేది ముష్టి పనులు
చేయడానికా..

మీరేమి పోలీసులు ..
మీదేమి వృత్తి ధర్మం..

ఛీ.. ఛీ...ఇంత సిగ్గు మాలిన
పనులా..

ఎందుకింత దిగజారుడుతనం...
దేనికోసం ఇంత నీచానికి
ఒడిగట్టడం...

ప్రజారక్షణ
మరిచి వ్యక్తి
పూజకు అలవాటు పడి
విధులు మరిచి వినోదం కోసం వికృత
చేష్టలు..
సిగ్గు విడిచి సమాజంలో దిగజారి పోయి..
ఖాఖీ వృత్తికే కళంకితం తెచ్చేలా..
కాసుల కోసం..కావాల్సిన పోస్టుల కోసం..
కక్కుర్తి పనులు చేసి కటకటాల పాలు
అవుతుంటే. .

## ఓ పోలీసన్న నీ పరువు పోతే ఎలా అన్న...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

నవ్విపోదురుగాక నాకేల సిగ్గు అన్న చందంగా నాలుగు రూపాయల కోసం నమ్మిన సిద్ధాంతాన్ని ,నమ్మి అప్పగించిన న్యా యమైన బాధ్యతను నడివీదిలో నిలబెడుతున్న నయా పోలీసులను చూసి ప్రజలు పక్కున నవ్వుతున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసుల పాత్ర చాలా కీలకమైనది.కానీ కొంతమంది ఖాఖీలు కాసుల కోసం,ఖరీదైన జీవితం కోసం..కావల్సిన పోస్ట్ కోసం ఖద్దరు బాబుల కాళ్ళ దగ్గర ప్రణవిల్లి పాడు పనులు చేస్తుంటే ఇదేనా ప్రజాస్వామ్య స్ఫూర్తి అన్నది అర్థం కావడం లేదు. చట్టానికి.. ధర్మానికి.. న్యాయానికి.. తేడా ఏమిటీ అంటే .."మనిషి తాను సుఖంగా, సంతోషంగా ఉంటూ, అవతలి మనిషి సుఖసంతోషాలకు ఇబ్బంది కలిగించకుండా జీవించడం - "ధర్మం"ఆ ధర్మాన్ని అనుసరించి సమాజ మనుగడ సాఫీగా సాగిపోయేలా సంఘం ఏర్పాటు చేసుకున్న కట్టుబాట్లు, విధివిధానాలు - "చట్టం"ఒకవేళ ఆ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే, నిజానిజాలు పరిశీలించి, నిర్ధారణ చేసి ఆ అపరాధానికి తగిన శిక్ష విధించేది - "న్యాయం"కాలాన్ని బట్టి ధర్మాలు మారిపోతూ ఉంటాయి. ఆ ధర్మాలకు అనుగుణంగా చట్టాలు తయారవుతుంటాయి. ఆ చట్టాలను అనుసరించి న్యాయస్థానాలు తీర్పులిస్తుంటాయి.ధర్మం పరిధి చాలా ఎక్కువ.

దాని లోతు అందరి బుద్ధులకూ అందేది కాదు. సమాజ హితమే దాని పరమావధి. ధర్మం చాలా కఠినమైంది కూడా. అందుకే రాముడంతటివాడు పుత్రధర్మాన్ని అనుసరించి అరణ్యవాసాన్ని, రాజధర్మాన్ని అనుసరించి సీతావియోగాన్ని అనుభవించవలసి వచ్చింది. ఈ సమాధానం మొదట్లో చెప్పిన ధర్మం అన్నది ఒక ఉదాహరణ మాత్రమే. కాకపోతే అది అన్ని కాలాలకూ వర్తించేది. ఇది కాక ఇలాంటి ధర్మాలు ఎన్నో ఉన్నాయి. ధర్మాలేమిటి; ధర్మశాస్త్రాలే ఉన్నాయి. ఈ ధర్మశాస్త్రాలు కూడా కాలానుగుణంగా మారిపోతూ ఉంటాయి. అందుకే కృతయుగ ధర్మశాస్త్రమైన మనుస్మృతి కలియుగానికి వర్తించదు. కలియుగానికి వర్తించే ధర్మశాస్త్రం పరాశరస్మృతి.

అలా అని ఒక కాలం ధర్మశాస్త్రం మరో కాలానికి అస్సలు ఉపయోగపడదని కాదు. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" - ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు ఆనంద తాండవం చేస్తారన్నాడు మనువు. ఈ ధర్మసూత్రం సర్వకాలీనమైనది.ఇక చట్టం వ్యక్తిగతంగా ఆలోచించదు.

ఆ మనసు దానికి లేదు. సమాజహితం కోసం ఏర్పాటు చేయబడ్డ కట్టుబాటును ఒకవ్యక్తి ఏ కారణంగా తప్పినా అతను చట్టాన్ని అతిక్రమించినట్టే లెక్క.

మిగతా 2లో





తమ్ముడు కర్మక్రియల్లో చంద్రబాబు



లోపలి పేజీలో

## నారా రామ్మూర్తి నాయుడు పెద్దకర్మ వేడుకలు

నారారామ్మూర్తినాయుడు కి నివాళుల ర్పించిన సీఎం చంద్రబాబు, లోకేష్, రాష్ట్రమంత్రులుఎమ్మెల్యేలు,ఎంపీలు, టిడిపినాయకులు..

## డ్రగ్స్ నియంత్రణకు 'ఈగల్'ను ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు 'ఈగల్'ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈగల్‌కు సంబంధించి అమరావతిలో కేంద్ర కార్యాలయం, జిల్లాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది.డ్రగ్స్ సరఫరా, రవాణా నియంత్రణపై ఈగల్ దర్యాప్తు చేయనుంది. ఈగల్ కోసం సిబ్బందిని డిప్యుటేషన్‌పై తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈగల్ ఫోర్స్‌లో చేరిన వారికి 30 శాతం ప్రత్యేక అలవెన్స్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.అలాగే, డ్రగ్స్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు 5 ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతిలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుపై హైకోర్టుకు నివేదించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈగల్ ఫోర్స్ కోసం రూ.8.59 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది.



# యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన

### -రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయి
### -రాష్ట్రం తిరోగమనంలో వెళుతోంది
### -వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగింది
### -'సెకీ'తో ప్రభుత్వ ఒప్పందంపై చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు ధీటుగా బదులిచ్చిన వైయస్ జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

రాష్ట్రంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఎలా విప్లవాత్మక అడుగులు పడ్డాయి. ఇప్పుడు అవిఎలా వెనక్కు వెళ్తున్నాయో చెబుతాను. రాష్ట్రంలో ఈరోజు చాలా బాధాకరమైన పరిస్థితులు. ఒక బడ్జెట్ ప్రవేశపెట్టడం. దాని ద్వారా కాన్ఫిడెన్స్ ఇవ్వడం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు.. ఇవేవీ కనిపించడం లేదు. సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ లేదు. యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన. రెడ్‌బుక్ పాలన కొనసాగుతోంది. ప్రతి చోటా దోపిడి. ఒక మాఫియా సామ్రాజ్యం. పైస్థాయి నుంచి కింది వరకు ఎక్కడిక్కడ కమిషన్లు. గతంలో అసాధ్యం అనుకున్న మార్పులు మనం చేసి చూపగలిగాం.

మేం తీసుకొచ్చిన ప్రతి మార్పు, నా సుదీర్ఘ 3648 కి.మీ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూశాక, తీసుకున్న నిర్ణయాల ద్వారా జరిగింది. ప్రతి రంగంలో ఒక విప్లవం తీసుకొచ్చాం. ఊహించని మార్పులు తేగలిగాం.– ప్రభుత్వ పథకాలు గ్రామాల్లోనూ డోర్ డెలివరీ చేశాం. ఆ విధంగా గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చాం.

మిగతా 2లో

## మూగబోయిన గొంతులు ఇప్పుడు బయటకు వస్తున్నాయి

డోలా బాల వీరాంజనేయ స్వామి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు ఎన్నో దారుణాలకు పాల్పడ్డారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. విపక్షాలకు చెందిన కార్యకర్తలు మాట్లాడేందుకు కూడా భయపడేవారని... అప్పుడు మూగబోయిన గొంతులు ఇప్పుడు బయటకు వస్తున్నాయని చెప్పారు. తప్పులు చేసిన వారిని క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు గడుస్తోందని... ఇప్పటి వరకు ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. సెకీతో విద్యుత్ ఒప్పందాల విషయంలో పెద్ద కుంభకోణం జరిగిందని చెప్పారు. నష్ట నివారణ కోసమే వైసీపీ నేతలు ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఎద్దేవా చేశారు.

## తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయి -ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల:-

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గతంలో సామాన్య భక్తులకు అనేక ఇబ్బందులు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో తిరుమలలో ఎన్నో వివాదాలు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా టీటీడీ పాలన కొనసాగుతోందని ఆనం తెలిపారు. ప్రతి నెల తిరుమలకు వచ్చి భక్తుల సౌకర్యాలు మెరుగుపడ్డాయా? లేదా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని 5,400 ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని తెలిపారు.

## ఢిల్లీ పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్ ను కలిసిన అనంత ఎంపీ అంబికా



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో, ఆయనను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేశ రాజధాని ఢిల్లీ నందు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ వివిధ సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఢిల్లీ మాన్సింగ్ రోడ్‌లోని తాజ్ మహల్ హోటల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆతిథ్యం ఇస్తున్న కార్యక్రమానికి సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి ఎంపీ పాల్గొన్నారు.

మిగతా 2లో

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్... కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

**రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ వెల్లడి ఓవర్ హాలింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. విభజన హామీలలో ఇది కూడా ఉంది. ప్రస్తుతం కాజీపేటలో ఉన్న ఓవర్ హాలింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.అప్‌గ్రేడ్ చేయాలని గత ఏడాది జులై 5న దక్షిణ మధ్య రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లేఖ రాసింది. అప్ గ్రేడ్ చేసిన యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌లను తయారు చేసేందుకు అనుగుణంగా యూనిట్‌ని అభివృద్ధి ఈ ఏడాది సెప్టెంబర్ 9న రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది.

# ఖాకీచులాటలో... ఖద్దరు..

మొదటిపేజీ తరువాయి

ఆకలికి తట్టుకోలేక ఒకడు దొంగతనం చేసినా, చట్టప్రకారం అది నేరమే. అతడు న్యాయస్థానం బోనులో నిలబడక తప్పదు.చివరిగా న్యాయం కనులు లేనిది. తన ముందు నిలబడ్డవాడు ఉన్నవాడా, లేనివాడా, మంచివాడా, చెడ్డవాడా, తనకు పరిచస్థుడా, కాడా! మొదలైన విశేషణాలను అది చూడదు, పట్టించుకోదు. వాద ప్రతివాదనలను, ఆ సంఘటన చూసినవారి సాక్ష్యాలనూ విని, పరిశీలించి తీర్పు చెబుతుంది.జస్టిస్ చౌదరి సినిమాలో.. "చట్టానికి, న్యాయానికి జరిగిన ఈ సమరంలో.." అనే సందర్భానుసారంగా వచ్చే పాట ఒకటుంది. ఆ పాటలో గీత రచయిత వేటూరి.. "కఠినమైనది ధర్మం, కనులు లేనిదీ న్యాయం, మనసు లేనిదీ చట్టం, మనిషి జన్మకిది ఖర్మం" అంటూ ఒకే ఒక్క వాక్యంలో ఇంత అర్థాన్నీ ఇమిడ్చేశారు. "మనిషి జన్మకిది ఖర్మం" అన్న మాట.. సినిమాలో ఆ ప్రత్యేక సందర్భం కోసం వ్రాసినదే అయినా, ప్రస్తుతం సమాజస్థితికి కూడా ఆ మాట అద్దం పడుతోంది. అయితే ఇక్కడ కొంతమంది పోలీసుల నిర్లక్ష్యం అశ్రద్ధ అవినీతి అలసత్వం కారణంగా పోలీసు వ్యవస్థ మసకబారుతోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఉదంతాలు కేవలం పోకేసుల అత్యుత్సాహం వలనే అధిక మయ్యాయని చెప్పాలి.ఇలా ఎందుకు అనాల్సింది వస్తుంటే నాటి వైసీపీ యంపి ప్రస్తుత ఏపీ శాసనసభ ఉపసభాపతి విషయంలో సీఐడీ అదనపు ఎస్పీ విజయ్ పాల్ అరెస్ట్ ఉదంతం చూస్తే ఎంత సిగ్గు మాలిన స్థితిలో పోలీసు వ్యవస్థ ఉన్నదో అర్థమవుతుంది.

కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన తరువాత పోలీసు వ్యవస్థ ఎంత దిగజారి పోయి ప్రజా ప్రతినిధుల సేవలో తరించి ప్రజలని ఎంత ఇబ్బందులు గురిచేసారో అర్థమవుతుంది. నటి కాదంబరి జైత్వాని ,ఆతరువాత సోషియల్ మీడియా పోకిరని కట్టడి చేయుట లోఐపీఎస్ లు ఎంత నిర్లక్ష్యం వహించి సస్పెండ్ ,బదిలీలు ఇలా అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న కూడా ఇంకా కొంతమంది కింది స్థాయి పోలీసులు కొత్త సీసాలో పాత సారా అన్న విధాన గత ప్రభుత్వములో అలవాటు పడిన తీరు ఇంకా మరలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా పోలీసు వ్యవస్థ ఇలా మాయని మచ్చ అంట కంటుకోవడం చాలా దారుణమని కొంతమంది పోలీసు అధికారులు ఆవేదన చెందుతున్నారు.

# ఢిల్లీ పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్ ను కలిసిన అనంత ఎంపీ అంబికా

మొదటిపేజీ తరువాయి

తదనంతరం అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారం కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎంపీ అంబిక లక్ష్మణ నారాయణ వినతి పత్రం అందజేసారు. అనంతపురం జిల్లాలో తమ దృష్టికి వచ్చినటువంటి శాఖల వారీగా తెలియజేశారు. గ్రామీణ అభివృద్ధి శాఖలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మరిన్ని నిధులను కేటాయించాలని, పథకం మరింత అభివృద్ధి చేయవలసిందిగా తెలుపుతూ, కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల కుటుంబాలకి అదనపు పనిదినాలు కల్పించాలని కోరారు. అలాగే, పని చేయుచోట కూలీలకు వసతులు నీరు, నీడ(షెడ్స్), మెడికల్ కిట్స్ కల్పించాలని, కూలీలకు పనిముట్లు కల్పించాలని కోరారు. కోవిడ్ టైంలో గ్రామీణ అభివృద్ధి శాఖలో గ్రామాలలో అనేకమంది కూలీలకు ఎక్కువ స్థాయిలో పని కల్పించి నారు అని, పనిచేసినటువంటి ఉద్యోగులకు ఆరు సంవత్సరాల నుండి ఒక్కరూపాయి కూడా వేతనం పెంచలేదని, ఉద్యోగుల గ్రేడింగ్ సమస్యలు, పదోన్నతులు కల్పించాలని కోరుతున్నారు. గతంలో గ్రామీణ శాఖ మంత్రిగా నారా లోకేష్ మాత్రమే జీతాలు పెంచారని గుర్తు చేశారు.

గ్రామ పంచాయతీనందు జిల్లా ప్రజా పరిషత్ ద్వారా 15 ఫైనాన్స్ కమిషన్ నిధులను పెంచి గ్రామస్థాయిలో మరిన్ని డెవలప్మెంట్ చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా, సానిటేషన్ విభాగాల ద్వారా గ్రామీణ స్థాయిలోను, పట్టణాల్లోనూ జలజీవన్ మిషన్ మరింత నిధులు కల్పించి ప్రతి ఇంటికి మంచి నీటిని అందించాలని కోరారు. జిల్లా పంచాయతీ విభాగం ద్వారా శానిటేషన్ వర్కర్స్ వేతనాలను సరైన సమయంలో ఇచ్చి, వేతనాలు పెంచవలసిందిగా మంత్రి కోరారు.

# యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన

మొదటిపేజీ తరువాయి

ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థ. వాలంటీర్ల వ్యవస్థ. దాదాపు 540 రకాల సేవలు అందించాం.– ప్రతి ఇంటికి మంచి చేశాం. ఎక్కడా, లంచాలు, వివక్ష లేదు.క్యాలెండర్ ఇచ్చి మరీ పథకాలు అమలు చేశాం. ఇది దేశంలో ఎక్కడా జరగలేదు. ఏకంగా రూ.2.73 లక్షల కోట్లు నేరుగా బదిలీ చేశాం. ప్రతి ఇంటికి మేలు చేశాం.ఈరోజు మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చాయి. పథకాల కోత మొదలైంది. ఏ పని కావాలన్నా టీడీపీ నాయకుల ఇళ్లు తిరగాల్సిందే.బడులు పూర్తిగా మార్చాం. ప్రైవేటుకు ధీటుగా వాటిని అభివృద్ధి చేశాం. ఇంగ్లిష్ మీడియమ్‌తో మొదలు పెడితే, సీబీఎస్‌ఈ, ఐబీ వరకు తీసుకొచ్చాం.– 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ. డిజిటల్ క్లాస్‌రూమ్స్. ట్యాబ్‌లు, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్, పూర్తి ఫీజు చెల్లింపు, అమ్మ ఒడి, మ్యాండేటరీ ఇంటర్న్‌షిప్ మొదలుపెడితే కరికులమ్‌లో మార్పులు.ఇలాంటి విప్లవాత్మక మార్పులన్నీ వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే వచ్చాయి. గ్రామంలోనే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఇంటి వద్దనే వైద్యం. విలేజ్ క్లినిక్స్, నాడు–నేడుతో పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఆస్పత్రులు బాగు పడ్డాయి. 52 వేల పోస్టులు భర్తీ చేసి జీరో వేకెన్సీ తెచ్చాం.– రాష్ట్రంలో స్పెషలిస్టుల కొరత కేవలం 4 శాతం. అది జాతీయ స్థాయిలో 61 శాతం. 3300 చికిత్సలు ఆరోగ్యశ్రీలో. ఆరోగ్య ఆసరా వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే.ఒకేసారి 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు మొదలైంది మా ప్రభుత్వ హయాంలోనే. చేయి పట్టుకుని రైతులను నడిపించాం. ఈ–క్రాప్ వ్యవస్థ, ఆర్బీకేలు, దళారుల ప్రమేయం లేకుండా పంటల కొనుగోలు.అదే ఈరోజు అన్ని వ్యవస్థలు తిరోగమనమే. ప్రతి రోజూ రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మెస్పీ కంటే దాదాపు రూ.400 కంటే తక్కువకు రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు. దళారుల చేతిలోనే అన్నీ. ప్రతి క్వార్టర్ అయిపోగానే, ఫీజులు చెల్లించేవాళ్లం. ఇప్పటికీ మూడు క్వార్టర్లు పూర్తి కాగా, జనవరికి నాలుగు క్వార్టర్లు. ఆ మేరకు పిల్లల ఫీజులు బకాయిలు.– కాలేజీల్లో పిల్లలను వెనక్కు పంపుతున్నారు. బడులకు పోయే పిల్లలు పంట పొలాల్లో పని చేస్తున్నారు.– రూ.2800 కోట్లు విద్యాదీవెన బకాయిలు. రూ.1100 కోట్లు వసతి దీవెన బకాయిలు. – ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.2200 కోట్లు దాటాయి. ఆరోగ్య ఆసరా ఊసే లేదు. 108, 104 సర్వీసులు మూలనబడ్డాయి.– వాలంటీర్లను తొలగించారు. వారికి రూ.10 వేలు ఇస్తామని పచ్చిగా మోసం చేశారు. అన్ని వ్యవస్థలు దారుణంగా వెనక్కు పోయాయి.సంపద సృష్టి అంటే..:– రాష్ట్రానికి ఉన్న ఆదాయం పెరిగేలా ప్రభుత్వం ఏదైనా చేస్తే, దాన్ని సంపద సృష్టి అంటారు. రాష్ట్ర పురోగతి కోసం ఎక్కడైనా ఆదాయం పెరిగే ఆలోచన చేయాలి. నిజానికి అది కేవలం వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగింది.– దాదాపు రూ.12 వేల కోట్లతో మూడు కొత్త పోర్టుల నిర్మాణం. పనులు కూడా వేగంగా జరిగాయి. ఒక పోర్టు దాదాపు 65 శాతం పూర్తి అయింది. నిజానికి వాటికి ప్రత్యేకంగా ఫండ్ కూడా అవసరం లేదు,నిజానికి ఆ పోర్టులు పూరైతేతే, ఎంతో ఆదాయం వచ్చేది. ఆ పోర్టులు రేపు లక్షల కోట్లు విలువ చేస్తాయి.– అదే విధంగా మెడికల్ కాలేజీలు. 17 కాలేజీలు కడుతుంటే, 5 మా హయాంలోనే పూర్తయ్యాయి. మరో మూడింటిలో ఎంసీఐ సీట్లు కూడా కేటాయించింది.– ఇలాంటి ప్రాజెక్టులు పూరైతే దాన్ని సంపద సృష్టి అంటారు. ఒక సీపోర్టు వస్తే, ఉద్యోగాలు వస్తాయి. జీఎస్‌డీపీ పెరుగుతుంది. మెడికల్ కాలేజీలు వస్తే వైద్యం ఖర్చులు తగ్గుతాయి. దాన్నే సంపద సృష్టి అంటారు. నిజానికి ఆదిశలో ఆరోజుల్లో విప్లవాత్మక మార్పులకు అడుగులు పడ్డాయి.చంద్రబాబు–విద్యుత్ రంగం:– ఆరోజుల్లో దాదాపు 18 లక్షల పంప్‌సెట్లు. దానికి ఉచిత కరెంటు కోసం దాదాపు రూ.9 వేల కోట్ల ఖర్చు.– అలాంటి పరిస్థితుల్లో.. చంద్రబాబు 5 ఏళ్ల పాలన చూస్తే.. విద్యుత్ రంగం దారుణం. డిస్కమ్‌లు పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయాయి. – డిస్కమ్‌ల పరిస్థితి చూస్తే, చంద్రబాబు రాకముందు రూ.29 వేల కోట్ల అప్పులు, బకాయిలు ఉంటే, ఆయన దిగిపోయేనాటికి అవి ఏకంగా రూ.86 వేల కోట్లకు ఎగబాకాయి. దాదాపు 23.88 శాతం సీఏజీఆర్. డిస్కమ్‌ల నష్ట పరిస్థితి.– ప్రభుత్వం నుంచి డిస్కమ్‌లకు సపోర్టు చూస్తే.. రూ.13,255 కోట్లు మాత్రమే చేయగా, మా ప్రభుత్వ హయాంలో రూ.47,800 కోట్లు. ఆ విద్యుత్‌ను 20 ఏళ్లపాటు ఉచితంగా ఇచ్చేలా, ప్రభుత్వం ఒక ఆలోచన చేసింది.టెండర్లు. చంద్రగ్రహణం:– 2020 నవంబర్ లో 6,400 మెగావాట్లకు సంబంధించి టెండర్లు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో, సోలార్ పార్కులు రాష్ట్రంలో పెట్టాలని టెండర్లు పిలిచాం. – ఆ టెండర్లలో రూ.2.49 నుంచి రూ.2.58 చొప్పున సరఫరాకు ఎన్టీపీసీ వంటి పెద్ద సంస్థలన్నీ పాల్గొన్నాయి. దాదాపు 24 బిడ్లు దాఖలయ్యాయి. – కానీ దురదృష్టవశాత్తూ మనం ఈ ప్రాజెక్టులు స్టార్ట్ చేయాలంటే చంద్రబాబు అనే చంద్రగ్రహణం కూడా మనకు ఉంది కాబట్టి, రకరకాల పద్ధతుల్లో కోర్టుల్లో ఈ ప్రక్రియ అంతా ఆపేసే కార్యక్రమం జరిగింది. కోర్టుల ద్వారా ఆగిపోయిన పరిస్థితులు కనిపించాయి.– 2020 నవంబరులో ఆ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి, ఆ తర్వాత వివిధ కోర్టుల్లో దీని కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చింది.సెకీ లేఖ రాక. తీపి కబురు:– 2021, సెప్టెంబరు 15న, రాష్ట్ర ప్రభుత్వానికి తీయటి కబురు వచ్చింది. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ నుంచి లేఖ వచ్చింది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) నుంచి వచ్చిన లేఖ సారాంశం చూస్తే..– 6400 మెగావాట్ల సోలార్ విద్యుత్ సరఫరా చేయడానికి సిద్ధమని ప్రకటించింది. ప్రభుత్వానికి వచ్చిన అతి తక్కువ ధర రూ.2.49 చూశాం. మీరు రైతులపై చూపుతున్న శ్రద్ధను అభినందిస్తున్నాం. డిస్కమ్‌ల మీద భారం తగ్గిస్తూ, రైతులను ఆదుకుంటున్న విధానాన్ని, వారికి ఉచిత విద్యుత్ ఇవ్వడాన్ని ప్రశంసిస్తూ, ఆ విద్యుత్‌ను తామే రూ.2.49కే ఇస్తామని సెకీ వెల్లడించింది.– అంతే కాకుండా, వారు చెప్పిన ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే.. ఒక స్పెషల్ ఇన్సెంటివ్‌గా.. ఐఎస్‌టీఎస్ (ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జెస్)ను 25 ఏళ్లపాటు రద్దు చేస్తామని వెల్లడించారు.– అలా 2026 నాటికి మొత్తం మీద 9 వేల మెగావాట్ల సౌర విద్యుత్ సరఫరా చేస్తామని సెకీ వివరించింది.ఇవీ ఆ లేఖ ముఖ్యాంశాలు. టేక్ ఎవేస్:నేను ఒక్కటే అడుగుతున్నాను. ఆ లెటర్‌లో టేక్ ఎవేస్ చూస్తే..1. కేంద్ర సంస్థ సెకీతో ప్రభుత్వం నేరుగా జరిపిన లావాదేవీ ఇది. ఇక్కడ మూడో వ్యక్తి ఎవరూ లేరు. ఇంకా చెప్పాలంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మధ్య విషయం.2. యూనిట్ రూ.2.49కే. ఇది రాష్ట్ర చరిత్రలో అతి తక్కువ ఖర్చుతో వచ్చే విద్యుత్.3. ఈ ప్రాజెక్టుకు మాత్రమే ఐఎస్‌టీఎస్ (ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జెస్) ఉండదు. ఇది స్పెషల్ ఇన్సెంటివ్‌గా ఇస్తున్నామని చెప్పడం.సంపద సృష్టి అంటే ఏమిటి? మీరే చెప్పండి:– గతంలో రాష్ట్రంలో సగటు విద్యుత్ కొనుగోలు ధర రూ.5.10. అదే మనకు 17 వేల మిలియన్ యూనిట్లు కేవలం రూ.2.49కే ఇవ్వడానికి కేంద్ర సంస్థ ముందుకు వచ్చింది.– అంటే ఒక్కో యూనిట్ ధర ఇక్కడ రూ.2.60 తగ్గింది. దీని వల్ల ఏటా రూ.4400 కోట్లు. 25 ఏళ్లలో ఆ మొత్తం దాదాపు రూ.1.10 లక్షల కోట్లు. మరి అది సంపద సృష్టి కాదా?అలాంటి ఆఫర్ కాదంటే..:– కేంద్రం నుంచి ఇలాంటి ఆఫర్ వస్తే.. అతి తక్కువ ధరకు విద్యుత్. ఐఎస్‌టీఎస్ మాఫీ. 25 ఏళ్లలో మీకు లక్ష కోట్లకు పైగా ఆదా. రైతులకు మంచి చేసేందుకు మీతో కలిసి వస్తామని అంటే..– అలాంటి లెటర్‌ను పక్కన పెడితే, మీరంతా నన్ను ఏమనేవారు? – ఇదే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఏమని విమర్శించేవారు. ఆలోచన చేయమని కోరుతున్నాను. రాష్ట్రానికి మంచి చేయాలని నేను అడుగులు ముందుకు వేస్తే, బురద చల్లుతున్నారు. వారు చేస్తోంది ధర్మమేనా? మనమంతా అడగాలి. చంద్రబాబుకు అన్నీ తెలుసు. అయినా ఆయనే ఆ నింద వేస్తున్నారు.– రూ.2.49కే యూనిట్ పవర్. ఇది ఒక చరిత్ర. కేవలం మా ప్రభుత్వం వల్లనే సాధ్యమైంది. అది చరిత్రాత్మక ఒప్పందం. అలాంటి ఒప్పందాన్ని తప్పుబడుతున్నారు. ఆరోపణలు చేస్తున్నారు.చంద్రబాబు హయాంలో విద్యుత్ కొనుగోళ్లు:– చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 2014–19 మధ్య 3494 మెగావాట్లకు సంబంధించి 133 పీపీఏలు చేసుకున్నారు. ఆ పీపీఏలు గమనిస్తే.. రూ.4.84 నుంచి రూ.4.83 వరకు ఉన్నాయి. 2014లో మాత్రం రూ.4.70కి వచ్చింది. – సోలార్ కు సంబంధించి.. 2500 మెగావాట్లకు ఆయన పీపీఏ చేసుకున్నారు. 2014లో 650 మెగావాట్లు సగటున రూ 6.49కు కొనుగోలుకు చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారు. రూ.5.25 నుంచి రూ.6.99 మధ్య ఒప్పందం చేసుకున్నారు.– 2015లో రూ.5.96 కు మరో 250 మెగావాట్లకు ఒప్పందం. 2016లో రూ.6.80, రూ.5.99, రూ.4.61, రూ.4.50 కి కొనుగోలు చేశారు. ఆయన సోలార్ ఎనర్జీని యావరేజ్ గా రూ.5.90కి కొనుగోలు చేశారు. అతి తక్కువ రేట్‌కు పీఎస్‌ఏ చేసుకోవడం తప్పా?: – చంద్రబాబు హయాంలో విండ్ పవర్ యావరేజ్ యూనిట్ ప్రైస్ రూ.4.63 అయితే.. సోలార్ యూనిట్ రూ.5.90. – మరి నేను రూ.2.49కు అంటే చంద్రబాబు పెట్టిన దానిలో సగం రేటుకు కొనుగోలు చేస్తే.. చీపెస్ట్ రేట్ కి పవర్ సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం నాకు లేఖ రాస్తే.. ఐఎస్‌టీఎస్ చార్జెస్ మాఫీ చేస్తామని చెబితే.. నేను స్పందించకపోయి ఉంటే నన్ను మీరేమని ఏమనేవారు?.– స్పందించిన నేను మంచివాడినా.. అంత దిక్కుమాలిన రేట్లకు పీపీఏలు చేసుకున్న చంద్రబాబు మంచి వాడా?ఎవరికి సంపద సృష్టి. ఎవరికి ఆవిరి?:– చంద్రబాబు హయాంలో సంపద ఎలా ఎరోడ్ (ఆవిరైపోయిందో) అయిందో చెబుతాను.– చంద్రబాబు సోలార్, విండ్ పీపీఏలను వైయస్సార్‌సీపీ చేసుకున్న సోలార్ ఒప్పందంతో పోలిస్తే.. అవన్నీ 25 ఏళ్ల పాటు రాష్ట్ర ప్రభుత్వంపై మోపుతున్న భారం.. రాష్ట్ర ప్రభుత్వం మోయాల్సిన భారం ఇది. – ఇదే మాదిరిగా చూస్తే.. 3500 విండ్ పీపీఏలకు సంబంధించి ఆయన చేసుకున్న రూ.4.84లు మైనస్ మనం చేసుకున్న రూ.2.49. అంటే రూ.2.35 రాష్ట్ర ప్రభుత్వం అదనంగా కట్టాల్సి వస్తుంది. ఇంటూ 3500 మెగావాట్లు అంటే 9000 మిలియన్ యూనిట్లు..– అంటే రూ.2.35 ఇంటూ 9000 మిలియన్ సంవత్సరానికి రూ.2 వేల కోట్లు.. 25 ఏళ్లలో రూ.50 వేల కోట్లు కేవలం చంద్రబాబు చేసుకున్న విండ్ యూనిట్ల వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం.– సోలార్ ఎనర్జీ ఒప్పందాలు చూస్తే.. చంద్రబాబు 2400 మెగావాట్లు ఆయన చేసుకున్న ఒప్పందం.. యావరేజ్ ప్రైస్ రూ.5.90.– అదే మేము ఒప్పందం చేసుకున్నది రూ.2.49. అంటే రూ.3.41 ఆయన చేసుకున్న పీపీఏల వల్ల రాష్ట ప్రభుత్వం అదనంగా కట్టాలి కదా? 2400 మెగావాట్లు అంటే.. 4200 మిలియన్ యూనిట్లు ఇంటూ రూ.3.41. ఏడాదికి 1500 కోట్లు సంవత్సరానికి భారం పడుతుంది. రూ.1500 కోట్లు ఇంటూ 25 ఏళ్లు అంటే.. రూ.37500 కోట్లు.. – జగన్ ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందం వల్ల 25 ఏళ్లలో రూ.1.10 లక్షల కోట్ల సంపద సృష్టి జరుగుతుంటే.. చంద్రబాబు చేసుకున్న సోలార్, విండ్ ఒప్పందాల వల్ల.. 25 ఏళ్లలో రూ.87,500 కోట్ల సంపద ఆవిరవుతుంది. తేడా గమనించండి. సెకీ లేఖ. పరిణామాలు. ఒప్పందం:– సెకీ నుంచి 2021, సెప్టెంబరు 15న లేఖ రాగా, ఇటువంటి మంచి ఆఫర్ రావడంతో, ఆ మర్నాడే క్యాబినెట్ మీటింగ్ ఉండగా, దాన్ని టేబుల్ ఐటెం కింద పెట్టాం. అంటే సెప్టెంబరు 16న క్యాబినెట్‌లో చర్చించాం. – ఎనర్జీ శాఖ అన్నీ అధ్యయనం చేసి వచ్చే క్యాబినెట్ నాటికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దాదాపు 40 రోజుల పాటు అన్నీ అధ్యయనం చేసిన ఇంధన శాఖ కమిటీ, 2021, అక్టోబరు 25న నివేదిక సమర్పించింది.– ఆ తర్వాత అక్టోబరు 28న క్యాబినెట్ జరగ్గా, ఆ నివేదికను క్యాబినెట్ ముందు ఉంచడం జరిగింది. – అన్నీ చర్చించిన తర్వాత క్యాబినెట్ ఏం చెప్పిందంటే, ఏపీఈఆర్‌సీ అనుమతి కూడా తీసుకోవాలని నిర్దేశించి, ఆమోదం తెలిపింది.– ఆ తర్వాత నవంబరు 11న ఏపీఈఆర్‌సీ క్లియరెన్స్ ఇచ్చింది. ఆ క్రమంలో డిసెంబరు 1, 2021న ప్రభుత్వం, సెకీ మధ్య పవర్‌సేల్ అగ్రిమెంట్(పీఎస్‌ఏ) జరిగింది.– దాంట్లో ఎవరెవరు సైన్ చేశారంటే.. సెకీ, రాష్ట్ర ప్రభుత్వం, నాలుగు డిస్కమ్‌లు సంతకాలు చేశారు. ఇక్కడ ఎక్కడా థర్డ్ పార్టీ లేదు.– స్పష్టంగా చెప్పాలంటే.. అది సెకీ, రాష్ట్ర ప్రభుత్వం, డిస్కమ్‌ల మధ్య జరిగిన ఒప్పందం. దానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి కూడా ముందే ఇచ్చింది.ఆ ఒప్పందం కనుక చేసుకోకపోయి ఉంటే..:– ఒక చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంటే.. రూ.2.49కే విద్యుత్ మన రాష్ట్రానికి దొరుకుతుంటే, ఇంకా స్పెషల్ ఇన్సెంటివ్‌గా ఐఎస్‌టీఎస్ మాఫీ. అదెంతో తెలుసా? ఒక్కో యూనిట్‌కు రూ.2. అంటే ఒక్కో మెగావాట్‌కు నెలకు దాదాపు రూ.4 లక్షలు. అంటే ఏడాదికి దాదాపు రూ.50 లక్షలు అన్నమాట. – అంత తక్కువ ధరకు మనకు సోలార్ విద్యుత్ వచ్చింది. ఆత్మ నిర్బల్ భారత్ కింద, సౌర విద్యుత్‌ను ప్రోత్సహిస్తూ, కేంద్రం మనకు ఆ ఇన్సెంటివ్ ఇచ్చింది.– అంత మంచి ఆఫర్‌ను నేను పక్కనపడేసి ఉంటే, అదే మీరు ఏమనేవారు? 25 ఏళ్లలో దాదాపు రూ.1.10 లక్షల కోట్లు ఆదా. అంటే అది సంపద సృష్టి కాదా? నిజానికి అది ఒక రోల్‌మోడల్ కేసు.అప్పుడు కూడా ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ ధర:– ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం తెలుసా? ఇదే సెకీ, అదే ఆత్మ నిర్బల్ భారత్ కింద.. తమిళనాడుకు కూడా విద్యుత్ సరఫరా చేసింది.– చత్తీస్‌గడ్ రూ.2.61. ఒడిషా రూ.2.61. తమిళనాడు రూ.2.61– అదే మన రాష్ట్రానికి 12 పైసలు తక్కువగా రూ.2.49కే తెస్తే, నన్ను సన్మానించాల్సింది పోయి, ఏం విమర్శలు చేస్తున్నారు.– చంద్రబాబు సంపద ఆవిరి చేస్తే, నేను సృష్టించాను. మరి ధర్మం, న్యాయం ఎక్కడుంది?ఎల్లో మీడియా పిచ్చి రాతలు:– ఇక ఎల్లో మీడియా రాతలు. వారికి తోడు తానా అంటే తందానా అంటూ, చంద్రబాబు, ఆయన పార్టీ నేతలు, ఇతర పార్టీల్లో ఉన్న ఆయన మనుషులు, హాఫ్ బేక్డ్ నాలెడ్జ్ ఉన్న వాళ్ల పిచ్చి విమర్శలు.– గుజరాత్‌లో రూ.1.99కే విద్యుత్ ఉత్పత్తి చేస్తుంటే, మనం రూ.2.49కి ఎందుకు కొన్నామని అంటున్నారు.– అక్కడి పరిస్థితులు వేరు. ఇర్రేడియేషన్ స్థితి. ఎడారి ప్రాంతాల్లో ఉత్పత్తి వ్యయం తక్కువ.– కానీ, చంద్రబాబు, ఎల్లో మీడియా అతి తెలివి ప్రదర్శిస్తూ.. గుజరాత్, రాజస్థాన్‌లో ఉత్పత్తి వ్యయం గురించి మాట్లాడుతున్నారు. కానీ, ఆయా రాష్ట్రాల్లో ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు ఎంతో తెలుసా? యూనిట్‌కు రూ.1.98.– మరి ఈనాడు గుజరాత్ గురించి రాశారు. అక్కడ యూనిట్ ఉత్పత్తి వ్యయం రూ.1.99 అంటున్నారు. మరి ఎక్కడ ఉత్పత్తి? ఎక్కడ వినియోగం? చూడాలి కదా?– అంటే గుజరాత్‌లోనే ఉత్పత్తి చేసి, ఆ రాష్ట్రంలోనే సరఫరా చేస్తున్నారు. అంటే మొత్తం అంతా రాష్ట్రంలోనే. అందుకే వారికి ఆ రేట్లు వర్తిస్తున్నాయి.– వారికి అక్కడ ఇర్రేడియేషన్ లెవెల్ వల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం రూ.1.99.– రాజస్థాన్‌లో చూస్తే, అదే స్థితి. ఉత్పత్తి, సరఫరా అంతా ఒకే రాష్ట్రంలో. అయినా ఈనాడులో అది రాయరు. కేవలం ఉత్పత్తి వ్యయం తక్కువ అని మాత్రమే చెబుతారు. అక్కడ కూడా ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు లేవు.

మరి అలా రాయడం వక్రీకరణ కాదా?కోవిడ్ తర్వాత, తాజాగా గుజరాత్‌లో సెకీ టెండర్లు చూస్తే..– 2024, మార్చి 15న టెండర్ల బిడ్లు చూస్తే, రూ.2.62 నుంచి రూ.2.67 వరకు ధర. అంటే గుజరాత్‌లోనే ఉత్పత్తి. ధర.– రాజస్థాన్‌లో కూడా బిడ్లు చూస్తే.. దాదాపు అవే ధరలు. అంటే ప్రస్తుత రెన్యూవబుల్ ఎనర్జీ రేట్లు ఇలా ఉన్నాయి.ఆ లెక్కన రూ.1.50కే రావాలి కదా?:– మనకు అక్కడి జనరేషన్ కాస్ట్ కంటే తక్కువకు రూ.2.49కే వచ్చాయని సంతోషపడాలి.– ఈనాడులో ఏం రాశారు? ఏళ్లు గడుస్తున్న కొద్దీ కొత్త మోడళ్ల టీవీల ధరలు తగ్గుతాయి. అలాగే విద్యుత్ ఛార్జీలు కూడా టెక్నాలజీ పెరిగిన తర్వాత తగ్గాలి కదా? అంటున్నారు.– ఆ ప్రకారం, ఈనాడు థియరీ ప్రకారం చూస్తే.. అదే గుజరాత్‌లో సోలార్ పవర్ ఇవాళ రూ.1.50కే రావాలి కదా? మరి రూ.2.67 వరకు ఎందుకు పోయింది? అంటే ఏ స్థాయిలో అబద్ధాలు చెబుతున్నారనే దానికి ఇవన్నీ ఉదాహరణలు.మీడియా ప్రశ్నలకు సమాధానంగా..చంద్రబాబు ఆ ఒప్పందాలు రద్దు చేసుకుంటే..– ఎవరూ అంత తెలివి తక్కువగా ఆ పని చేయరు. అంత తక్కువ ధరకు విద్యుత్ దొరకదు. పైగా 25 ఏళ్లలో లక్ష కోట్లకు పైగా ఆదా. 2009 నుంచి చూస్తే.. రూ.3.70 మొదలు చంద్రబాబు హయాంలో రూ.6.99 వరకు చేరింది.– మా హయాంలో ఒకే అగ్రిమెంట్. యూనిట్ ధర రూ.2.49.అంత తక్కువ ధరకు ఎవరూ కొనుగోలు చేయలేరు. ఇది వాస్తవం.ఇంకా చెప్పాలంటే చరిత్రాత్మకం. – డిస్కమ్‌లు కరెంటు కొంటున్నాయి. సెకీ సరఫరా చేస్తోంది. మేము యూనిట్‌కు రూ.2.49 చొప్పున సెకీకి చెల్లిస్తున్నాం. అది అప్పట్లో చాలా తక్కువ ధర. పైగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీల మాఫీ. – అంత మంచి ఆఫర్ ఎవరైనా వదులుకుంటారా? మీరే చెప్పండి. దాని వల్ల ఏటా రూ.4400 కోట్లు ఆదా. అంటే 25 ఏళ్లలో రూ.1.10 లక్షల కోట్లు ఆదా.– అమెరికాలో నమోదైన డాక్యుమెంట్‌లో ఎక్కడా నా పేరు లేదు. కావాలంటే చూడండి. ఇక్కడ పత్రికల్లో నా పేరు రాసిన వాళ్లనే అడగండి.– సెకీ, రాష్ట్ర ప్రభుత్వం, డిస్కమ్‌ల మధ్య ఒప్పందం. మధ్యలో దళారి లేడు. అలాంటప్పుడు అవినీతికి అవకాశం ఎక్కడ?– వాణిజ్యవేత్తలు పాలకులను కలవడం కొత్త కాదు. అన్ని చోట్లా జరుగుతుంది. నన్ను అదానీ కలవడం కొత్త కాదు. ఆయన నన్ను చాలాసార్లు కలిశారు. సెకీతో ఒప్పందానికి ముందు, తర్వాత కూడా కలిశారు. ఆయన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టారు. అందుకే కలిశారు. ఆ భేటీకి వేరే ప్రత్యేకత లేదు.– నిజానికి సెకీ మాకే కాకుండా, వేరే రాష్ట్రాలకు కూడా రాసి ఉండొచ్చు. వారు స్పందించక పోయి ఉండొచ్చు. కానీ, మేము స్పందించాం.ఈనాడు, ఆంధ్రజ్యోతిపై పరువునష్టం దావా:– అన్ని వాస్తవాలు మరుగు పరుస్తూ, రోజూ నాపై దుష్ప్రచారం చేస్తూ, ఈనాడు, ఆంధ్రజ్యోతి పచ్చి అబద్ధాలు రాస్తున్నారు. అందుకే వారిపై నష్టం దావా వేయబోతున్నాను. రూ.100 కోట్లకు దావా వేయబోతున్నాను.– వారు పూర్తిగా తెలుగుదేశం కోసం పని చేస్తున్నారు. కంటిన్యూగా నాపై నిందలు వేస్తున్నారు. నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. నా ప్రతిష్టకు భంగం వాటిల్లేలా చేస్తున్నారు.– వాస్తవాలు మరుగునపర్చి, పచ్చి అబద్ధాలు వండి వారుస్తున్నారు. యూనిట్ పవర్ రూ.2.49కే కొనడం, ఐఎస్‌టీఎస్ మాఫీ.. అవన్నీ దాచిపెట్టి, నాపై ఆరోపణలు చేస్తున్నారు.– అదే పనిగా, నన్ను నిందిస్తున్నారు. నా పేరు ప్రఖ్యాతలు నాశనం చేయాలని చూస్తున్నారు. రెప్యుటేషన్ దెబ్బ తీస్తున్నారు.– అందుకే 48 గంటల సమయం ఇచ్చి, క్షమాపణ చెప్పాలని కోరుతాను. వారు ఆ పని చేయకపోతే, రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తాను.– ఒకవేళ, నేను సెకీ లేఖను పక్కనపెట్టి ఉంటే, ఏమనేవారు? అది కేంద్ర ప్రభుత్వ సంస్థ కాబట్టి, నీకు ఏ ప్రయోజనం కలగదు కాబట్టి, పట్టించుకోలేదని, ప్రైవేటు ఒప్పందాలకు ప్రాముఖ్యం ఇస్తున్నానని రాసేవాళ్లు.– డీబీటీలో రూ.2.73 లక్షల కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేశాం. అంత సాహసం ఎవరూ చేయరు. ఎందుకంటే, దాని వల్ల ఎవరికీ లంచాలు రావు. కానీ మేం చేసి చూపాం. విద్యా రంగంలో మార్పులు చేసి, చరిత్ర సృష్టించాం.

చివరగా..– అన్నీ ఆధారాలతో మాట్లాడాను. సాక్ష్యాలు కూడా చూపాను. పరువు నష్టం దావా కూడా వేస్తున్నాను. అన్నీ ఓపెన్‌గా చెబుతున్నాను. – అసెంబ్లీలో బడ్జెట్‌లో ప్రభుత్వ అప్పు రూ.6.46 లక్షల కోట్లు అని డాక్యుమెంట్‌లో స్పష్టంగా చూపినా, బయట ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. – రాష్ట్ర అప్పు రూ.10 లక్షల కోట్లు అని, రూ.12 లక్షల కోట్లు అని అసత్యాలు చెబుతున్నారు. దీనికి హద్దూ, అదుపు ఉండదా?– సోషల్ మీడియాలో పోస్టులు పెడితే, పీడీ యాక్ట్ కింద కేసు పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. ఇక్కడ యథేచ్ఛగా చట్ట ఉల్లంఘన జరుగుతోంది.

## కామ్రేడ్ పీతా శివన్నాదం 29వ వర్ధంతి



ప్రజాభూమి. కృష్ణాజిల్లా కోదూరు

కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వ వర్ధంతి సందర్భంగా కృష్ణాజిల్లా కోదూరు మండలంలో కామ్రేడ్ పీతా శివన్నాదం 29వ వర్ధంతి సభప్రారంభం ముందు కామ్రేడ్ పీత శివ నాదం స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నవారు వై దేవమ్మ శివన్నాదం సతీమణి జెండా ఆవిష్కరించడం జరిగింది విజ్ఞాన కేంద్రం ముందు ఉన్న జెండా దిమ్మెను కామ్రేడ్ గుంటూరు రాఘవులు గారు అలాగే అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కరీం భాష గారు వీరిద్దరి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది కోదూరు మండలం మార్క్సిస్ట్ విజ్ఞాన కేంద్రం నందు కామ్రేడ్ నడకుదురు నరసింహారావు అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కరీం బాషా మాట్లాడడం జరిగింది అలాగే కామ్రేడ్ నాగేందర్ మాస్టర్ గారు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆఫీస్ పై జరుగుతున్న కోర్టు కేసుల గురించి వివరించడం జరిగింది అలాగే కామ్రేడ్ పీత శివన్నాదం గారికి విప్లవ జోహార్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అరుణోదయ ప్రధాన కార్యదర్శి మల్సూర్ ఆంధ్ర ప్రదేశ్ కార్యదర్శి సుధాకర్ కృష్ణాజిల్లా ఏపీ ఆర్ సి ఎస్ అధ్యక్షులు గుంటూరు రాఘవులు లంక సుబ్బారావు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన వైసిపి నేత ముదునూరి

### విలేకరి కుటుంబానికి భరోసా ఇచ్చిన ముదునూరి



ప్రజాభూమి శంఖవరం :

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు కష్ట, సుఖాల్లో నేనున్నానంటూ భరోసా కల్పించడంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు ముందుంటారనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన గళ్ళా చిట్టిబాబు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని, ఒమ్మంగి గ్రామానికి చెందిన విలేకరి బాలకృష్ణ కుటుంబాన్ని గురువారం ముదునూరి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. విలేఖరి బూతుకూరి బాలకృష్ణ తనయుడు ఇటీవల ప్రమాదవశాత్తు మృత్యువాత పడడం తనను ఎంతగానో కలచి వేసిందని ముదునూరి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. విలేకరి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని ముదునూరి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు ఏనుగు శ్రీను, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, మాగాపు శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పట్ల వివక్షత చూపరాదు!జిల్లా హెచ్డి డిపిఎం అనీల్ కుమార్

- వరకట్న వేధింపులు మానుకోవాలి.బాల్యవివాహాలు ప్రోత్సాహించరాదు
- ఆడపిల్లలపట్ల సోదరి భావంతో మెలగాలి




ప్రజాభూమి ,రామచంద్రపురం

మహిళల పట్ల వివక్షత చూపరాధని, ఆడపిల్లల పట్ల మంచి స్వభావం కలిగి లింగ వివక్షత చూపకుండా కలిసిమెలిసి మెలగాలని జిల్లా హెచ్డి యాంకర్ పర్సన్ అనిల్ కుమార్ సూచించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జెండర్ కాంపైన్ లోభాగంగా గురువారం మండల కేంద్రమైన కాజులూరులో ఇన్చార్జి ఏపీఎం సురేష్ ఆధ్వర్యంలో జెండర్ క్యాంపెయిన్ జరిగింది. ఈ జెండర్ క్యాంపెయిన్ లో లింగ వివక్షతచూ పకూడదని ఆడపిల్లల పట్ల మంచి భావము కలిగి ఉండాలని ఆడపిల్లలను బాగా చదివించాలని హింసాత్మక ఘటనలు జరగకుండా చూడాలని ,చట్టాల గురించి తెలుసుకోవాలని జిల్లా హెచ్డి యాంకర్ పర్సన్ అనిల్ కుమార్ తెలియజేశారు అదే విధంగా ఆడపిల్లలు దేశానికి బంగారు భవిష్యత్తుని, మహిళలు గొప్ప శక్తి కలిగిన వారనిహై స్కూల్ టీచర్ బెన్హర్ తెలియజేశారు ఈనెల 25 నుండి వచ్చేనెల 23 వరకు రోజుకొక ఒక కార్యక్రమం నిర్వహిస్తూ ఆయా గ్రామాల్లో మహిళల పట్ల జరుగుతున్న పరిణామాలుపై ప్రచారం ద్వారా జండర్ కంపెనీ కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో జెండర్ రిసోర్స్ ఇంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇంచార్జ్ ఏ పి యం సురేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్,సీసీ జ్యోతి, వివోఏల ఓబీలు,అకౌంటెంట్ , తదితరులు పాల్గొన్నారు . తొలుత మహిళా మండలి భవనం నుండి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రామ పురవీధుల్లో జెండర్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.



## ఆదర్శప్రాయుడు జ్యోతిరావుపూలే ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్

ప్రజాభూమి, బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో గురువారం నాడు జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని వేడుకలను కళాశాల కరస్పాం డెంట్ మాజీ మంత్రివర్యులు డిఎల్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వలి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్ యూనిట్) ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ముండ్ల పాటి చంద్రశేఖర్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశం భారతదేశం గర్వించదగ్గ మహోన్నత సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషిచేసిన మహనీయులని



మహిళల విద్యకోసం ఎనలేని కృషి చేసిన మహనీ యులని సమాజంలోని నేటి యువతకు ఆదర్శప్రాయులు జ్యోతిరావు పూలే అని ఇటువంటి మహనీయుల త్యాగ పుణ్యఫలితాల కారణం గా నేడు స్త్రీలు సమాజంలో విద్యను అభ్యసించి జ్ఞానవంతులుగా వెలుగొందుతు



న్నారని అటువంటి మహనీయులను ప్రతి పౌరుడు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విద్యార్థిని విద్యార్థు లకు తెలిపారు ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యా పకులు జగన్,శారద స్వప్న, బాలసుబ్బయ్య, తులసి, కుమారి, సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## భారత ప్రథమ సామాజికతత్వవేత్త,సమన్యాయ సత్యశోధకుడు మహాత్మ జ్యోతిరావు పూలే

### రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు ఏలేశ్వరం లింగంపర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొత్త కొండబాబుకు ఘన సన్మానం

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక విద్యుత్ ఉపకేంద్రం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి కృషి చేశాడని అన్నారు. మహిళల విద్య కులాంతర విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన కుల వివక్ష విముక్తి కోసం పోరాడిన వ్యక్తిని కొండబాబు అన్నారు. అనంతరం ఏలేశ్వరం, లింగంపర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్తకొండ ఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో వాగు గున్న బాబు, తాళ్లూరు గొల్లాజి, వి. నానాజీ , మామిడిపాక సతీష్, పులవర్తి శ్రీను, గ్రంధి శ్రీనివాస్, వాగు బుల్లి ఎల్లపరాజు, వి దత్తు, కే నారాయణ, సూరిబాబు, సాకేత్, వి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యవస్థాపకత అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు నేతృత్వంలో కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో " వ్యవస్థాపకత – అభివృద్ధి " అనే అంశం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.దేవరపల్లి చెన్నారావు మాట్లాడుతూ వ్యక్తిగత మరియు వృత్తి పరమైన విజయాలను అవసరమైన నాయకత్వ లక్షణాలను వ్యవస్థాపక త ప్రోత్సహిస్తుందని తెలిపారు. డిగ్రీ స్థాయి నుండే విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగాన్వేషణే కాకుండా వ్యవస్థాపకత పట్ల అవగాహన పెంచుకుంటే వారే సంస్థలను నెలకొల్పి వాటిలో అనేక మందికి ఉపాధి అవకాశాలను కల్పించే స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన చార్టెర్డ్ అకౌంటెంట్ శ్రీ తాళ్లూరి రవితేజ మాట్లాడుతూ వ్యవస్థాపకత కొత్త ఆవిష్కరణ (స్టార్ట్ – అప్ )లకు దారిచూపుతుందని, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. సమాజ అవసరాలకు అనుగుణంగా నూతన వ్యవస్థాపకతలను స్థాపించి తద్వారా స్వయం ఆర్థిక పరిపుష్టి మాత్రమే కాకుండా దేశ ఆర్థిక వృద్ధిని కూడా పెంపొందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్యూ కో




ఆర్డినేటర్ డా.పి.వి.వి.సత్యనారాయణ, కామర్స్ అధ్యాపకులు పద్మశేఖర్, ఇంటర్న్ షిప్ కో ఆర్డినేటర్ వారణాసి మల్లిఖార్జునశర్మ, అకడెమిక్ కో ఆర్డినేటర్ విశ్వేశ్వర్, ఝాన్సీ దేవి, వెంకట్రావు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో జ్యోతిర్లింగాలు దర్శించుకున్న జగద్గురు విధుశేఖర భారతి స్వామి

### ఘన స్వాగతం పలికిన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో గురువారం శృంగేరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతీ స్వామి వారుభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కోటి పార్థివలింగాలతో



మహా రుద్రాభిషేకం జరిగిన ప్రదేశాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మహా స్వామివారికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు వారి కుటుంబ సభ్యులు భక్తులతో కలిసి ఘన స్వాగతం అందించారు. అనంతరం ఈ దేవాలయం విశిష్టత గురించి తెలియజేసి వారి కుటుంబం దేశంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాల వద్దకు వెళ్లి అక్కడే అభిషేకించి తీసుకొచ్చిన లింగాలను ఇక్కడ ప్రతిష్టించామని మొన్న వచ్చిన ఏలేరు భారీ వరదలకు కూడా ఎక్కడ చె క్కుచెదరకుండా జ్యోతిర్లింగాలు నిలబడ్డాయని భగవత్ సంకల్పంతో నీదంతా జరిగిందని స్వామీజీకి ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ వివరించారు. భక్తుల సహకారంతో కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం నిర్వహించామని ఇక్కడే కోటి లింగాలతో మహా లింగం ఏర్పాటు చేస్తున్నామని స్వామీజీతో జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజం అభివృద్ధి తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

విద్యతోనే సమాజ అభివృద్ధి చెందుతుందని మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు అని పూలే గారి వర్ధంతి సందర్భంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న పరివర్తన స్థలములో మహాత్మ జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ విద్యకు స్థానం లేని చోటఅక్షరం అనే పదం నిషేధించబడిన చోటబడుగు బలహీన వర్గాలకు విద్య లేనిదే వివేకం రాదని గ్రహించి, నాటి కరుడుగట్టిన సామాజిక వ్యవస్థ గీతను ఎడమకాలితో చెరిపివేసి అక్షరానికి పునాదులు వేసిన యోధుడు పులే విద్యకు స్థానం లేని చోటఅక్షరం అనే పదం నిషేధించబడిన చోటబడుగు బలహీన వర్గాలకు విద్య లేనిదే వివేకం రాదని గ్రహించి, నాటి కరుడుగట్టిన సామాజిక వ్యవస్థ గీతను ఎడమకాలితో చెరిపివేసి అక్షరానికి పునాదులు వేసినారు భారతదేశ ప్రథమ సామాజికతత్వవేత్త , సమన్యాయ సత్య బోధకుడు అని, అంటరానితనాన్ని, కుల వ్యవస్థను నిర్మూలించడంలో, మహిళలు యొక్క అభ్యున్నతికి పాటుపడడంతో పాటుగా, విద్యారంగంలో, వితంతు మహిళల పట్ల ఆయన ఎనలేని సేవలు అందించారని, జ్యోతిరావు పూలే గారు,భార్య సావిత్రిబాయి పూలే గారు కలిసి భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాలను నిర్మించడం జరిగిందని, వితంతు మహిళలకు ఒక భవనాన్ని కూడా నిర్మించాలని, దిగువ కులాల సమాన హక్కుల కొరకు సత్య శోభక్ సమాజ్ అనే సొసైటీ ని కూడా ఏర్పాటు చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు కాయల మణికంఠ సూరపరెడ్డి నరేష్ రాజనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## చాపల చెరువుకి వ్యర్థాలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు
### పెదపాడు ఎస్ఐ సతీష్

ప్రజా భూమి ప్రతినిధి, పెదపాడు



చేపల చెరువు లకు చికెన్ వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై చికెన్ వ్యర్థాలను రవాణా చేసే వారి యొక్క ఆటలను కట్టిస్తున్న పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ కట్టా శారదా సతీష్. పెదపాడు ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వారి యొక్క సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించగా ఏపీ 39 యు యు 3336 ఐషర్ ట్రక్కు లలో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు సరఫరా చేస్తున్నటు వంటి వాహనము అదుపు లోనికి తీసుకుని డ్రైవర్ మరియు యజమానులు పై చేపల చెరువుల యజమానులపై చర్యలు పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ చర్యలు తీసుకుంటున్నారు. వాహన యజమానులపై డ్రైవర్ పై కేసులు నమోదు చేసి చికెన్ వ్యర్థాలను ధ్వంసం చేశారు .ప్రజల ఆరోగ్యానికి వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్న చికెన్ వ్యర్థాల రవాణాను చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చికెన్ వ్యర్థాలను రవాణా చేస్తున్న వారి యొక్క సమాచారాన్ని డయల్ 112 కు గాని పెదపాడు ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 కు సమాచారాన్ని అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యం గా ఉంచుతామని ఆయన కోరారు.

## నిరుద్యోగులకు చక్కటి అవకాశం
### చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి



నిరుద్యోగ యువత యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ అన్నారు.చింతలపూడి లోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాల కోసం వచ్చిన నిరుద్యోగుల రిజిస్ట్రేషన్ లను పరిశీలిస్తున్న చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్.చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ 10%ష్ట%,ఇంటర్,డిగ్రీ ఆపైన ఇంగ్లీషులో మాట్లాడగలగాని ,ఫ్రెషర్స్ మరియు అనుభవం కలిగిన యువతి, యువకులను తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన వారు సరైన ధ్రువపత్రాలతో నేరుగా ఇంటర్వ్యూకి హాజరవ్వాలని, నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ నిరుద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తిస్తూ చట్టం చేయాలి
### కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తిస్తూ చట్టం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్ ) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం. సురేష్, ఏ. ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికలకు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మతం మారినంత మాత్రాన కులవివక్ష పోలేదని, అంటరానితనం కొనసాగుతూనే ఉందని, కులదురంకార దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో దళితులకు కల్పించిన మౌలిక హక్కులను మతంతో నిమిత్తం కాకుండా అందరికి వర్తించేలా చట్టాన్ని సవరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, తాసిల్దార్ సరస్వతి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దమట్టపల్లి గ్రామం వద్ద ఐకెపి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని బయట మధ్య దళారీల వద్ద ధాన్యం కొనుగోలు చేసి, వివిధ రకాల మోసాలకు గురి కావద్దని ఆమె తెలిపారు.

## ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ విజేతను అభినందించినజిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ విజేత మందపల్లి శ్రీనివాసరావును గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అభినందించారు. ఈ నెల 21నుంచి 23 వరకు పంజాబ్ ఖరార్ లో జరిగిన రైతు బారా యూనివర్సిటీ నిర్వహించిన ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో 550 మంది పవర్ లిఫ్టర్స్ పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో కాకినాడ డిపోలో డ్రైవర్ గా పనిచేయుచున్న ఎం.శ్రీనివాసరావు 450 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలచి బంగారు పతకాన్ని సాదించారు. అదేవిధంగా జనవరి 2025లో బెంగుళూరులో జరగబోయే వరల్డ్ వైడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు కాకినాడ జిల్లా నుంచి ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస కుమార్ తో కలిసి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయిలో కాకినాడ జిల్లాకు గుర్తింపు తిసుకువచ్చిన శ్రీనివాసరావును ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి మన దేశానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం :ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు గొడవలు సృష్టిస్తే సహించం
### శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలోని భూములకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనిపోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.ఆర్ అండ్ ఆర్ భూములు రక్షణ పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక ఆపరేషన్ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.భూములు సర్వే చేసి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామని అని చెప్పారు.ఆర్ అండ్ ఆర్ భూముల్లో అక్రమ వ్యవసాయ సాగు చేస్తున్న వారిపై చర్యలకు



ఆదేశం. నిర్వాసితుల్లో ఇబ్బందులు తలెత్తితే ఊరుకోం.నిర్వాసితుల విషయం లో అధికారులు చిత్తశుద్ధిగా విధులు నిర్వహించాలి లేదంటే చర్యలు తప్పవుఅని హెచ్చరించారు.ఆర్ అండ్ ఆర్ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చినట్లు చెప్పారు.నిర్వాసితుల కోసం ప్రత్యేక ఆపరేషన్ చేస్తున్న ఎమ్మెల్యే చిర్రి పై ప్రజలు నిర్వాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పుట్రేపులో ప్రమాధబరితంగా ఉన్న విద్యుత్ వైర్లు సరిచెయ్యాలని వినతి

ప్రజాభూమి,టి.నరసాపురం.



స్థానిక పంచాయతీ పుట్రేపు గ్రామంలో ప్రమాధబరితంగా ఉన్న విద్యుత్ వైర్లు సరిచెయ్యాలని కోరుతూ పుట్రేపు గ్రామానికి చెందిన యువకులు గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే రోడ్డు మార్గంలో మరియు గ్రామంలో రెండు చోట్ల విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగి పోయాయని దీంతో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి న్నారు. వైర్లు కిందకు వేళాడుతూ ఉండడం వల్ల పెద్ద వాహనాలు వెళ్ళినపుడు ఏం ప్రమాదం చోటుచేసుకుంటుందోనని వాహనదారులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రమాధభరితంగా ఉన్న విద్యుత్ వైర్లు సరిచెయ్యాలని, స్తంభాలు నిలబెట్టి సమస్య పరిష్కారించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బాణాల నాగేంద్ర, కట్టూరి నాగరాజు, గుర్రం రాము, కాటిక ఏలియా తదితరులు ఉన్నారు.పుట్రేపు గ్రామానికి చెందిన యువకులు గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే రోడ్డు మార్గంలో మరియు గ్రామంలో రెండు చోట్ల విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగి పోయాయని దీంతో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి న్నారు. వైర్లు కిందకు వేళాడుతూ ఉండడం వల్ల పెద్ద వాహనాలు వెళ్ళినపుడు ఏం ప్రమాదం చోటుచేసుకుంటుందోనని వాహనదారులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రమాధభరితంగా ఉన్న విద్యుత్ వైర్లు సరిచెయ్యాలని, స్తంభాలు నిలబెట్టి సమస్య పరిష్కారించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బాణాల నాగేంద్ర, కట్టూరి నాగరాజు, గుర్రం రాము, కాటిక ఏలియా తదితరులు ఉన్నారు.

## మెట్ట పంటల విత్తన అభివృద్ధి క్షేత్రమును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి

ప్రజాభూమి,టి.నరసాపురం.



మండలంలోని అలంచర్ల రాజుపాలెంలో శ్రీ రాజీవ్ గాంధీ మెట్ట పంటల విత్తన అభివృద్ధి క్షేత్రమునకు కేటాయించిన స్థలాన్ని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె హబీబ్ భాష సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తన క్షేత్రం నాకు ఆర్ఎస్ నెంబర్ 70లో పూర్తి విస్తరణం 123. 6 స్థలం ఉందని ఆస్థానంలో విత్తనక్షత్రానికి 40 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని కేటాయించిన భూమికిఇటీవల సర్వే డిపార్ట్మెంట్ వారు సరిహద్దులు నిర్ణయించి సరిహద్దులను కేటాయించారు కానీ వారు చూపించిన సరిహద్దులు స్పష్టత లేనందున ఆ భూమిని సబ్ డివిజన్ చేయించి పూర్తిస్థాయిలో సరిహద్దులను కేటాయించవలసినదిగా సర్వే డిపార్ట్మెంట్ వారు మరల ఒకసారి పూర్తిస్థాయిలో పరిశీలించి సబ్ డివిజను మరియు సరిహద్దులను కేటాయించడానికి పూర్తిస్థాయిలో సబ్ డివిజన్ చేయించాలని స్పీడ్ ఫారం వ్యవసాయ సహాయ సంచాలకులు మరియు సీడ్ ఫారం మేనేజర్ ల కు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో చింతలపూడి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. నాగ కుమార్, మండల వ్యవసాయ అధికారి బి .సుమలత రాణి ఏ ఈ ఓ లు వి గంగాధర్ రావు ,ఎం. శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శబరిమలై సన్నిధానానికి బయలుదేరిన వేలంక అయ్యప్ప స్వాములు

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో స్థానిక గండే వారి రామాలయంలో నలభై ఒక్క రోజుల దీక్ష పూర్తి చేసిన అయ్యప్ప స్వామి భక్తులు భక్తి శ్రద్ధలతో ఇరుముడి కట్టుకొని శబరిమలై సన్నిధానానికి బయలుదేరారు.41 రోజుల పాటు వైభవంగా పూజా కార్యక్రమాలు,అభిషేకాలు,నియమ నిష్టలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప మాలధారణ స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు.ఇరుముడి కట్టుకొని శబరిమలై సన్నిధానానికి బయలుదేరిన అయ్యప్ప భక్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, భక్తులు,అయ్యప్ప స్వామి అభిమానులు అధిక సంఖ్యలో హాజర్వడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ యాత్రలో స్వాములకు గండే చల్లారావు,రామతులసి దంపతుల కుమారుడైన గండే చిన్న కాశీ భోజనాల ఏర్పాట్లు చేస్తుండడంతో ఎరికిరెడ్డి బాబురావు,ఎరికిరెడ్డి దొరబాబు, ప్రవీణ్,శ్రీరామ్,పోలారావు,శెట్టి ఉమామహేశులతో పాటు పలువురు స్వాములు ఆశీస్సులు అందించారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి..
### -సాయిధ దళాలు చేస్తున్న కృషిని గుర్తు చేసుకుంటూ ధారాళంగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




సాయుధ బలగల జెండా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు మాసములో ఏడవ తేదిన నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సాయుధ దళాలు దేశరక్షణ కొరకు అహర్నిశలు కృషిచేస్తాయని అనునిత్యం మన భద్రతను, దేశ క్షేమానికి సంబంధించి నిరంతరం పోరాటం చేస్తుంటారని ఆయన పేర్కొన్నారు. మాజి సైనికులు, యుద్ధ వితంతువులు సంక్షేమం కోసం ఫ్లాగ్ డే సంధర్భంగా మనం అందించే విరాళాలు ఒక మంచి కార్యక్రమం కోసం సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సాయుధ దళాలు కోసం ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలన్నారు.విరాళాలు అందచేసే వ్యక్తులు సంస్థలు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం వారి పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. జిల్లా పరిషత్ శాఖ, కాకినాడ బ్రాంచ్ లోని ఖాతా సంఖ్య 62064060623 %×ఖీూజ% కోడ్ %ూదీ×చీ%0020974 నేరుగా జమ చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ విరాళాలు అందచేసే వారికి ఆదాయం పన్ను నుంచి మినహాయింపులు వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే
### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు

అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది, కూటమి నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించిన మహనీ యుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంపీ కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే ద్వారా భారత దేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని ఎంపీ తెలిపారు. సాంఘిక సంస్కరణ ఉద్యమం ద్వారా మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వీర్ల ప్రతాప్, కాట్రు బాలకృష్ణ, మాగంటి హేమసుందర్, ఎంపీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుంది
### టిడిపి మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు.



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు పార్టీ అన్ని వేళల అండగా నిలుస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు అన్నారు. మండలంలోని అంతర్వేదిగూడెంకు చెందిన కొక్కిర సంకరు అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆదే శాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ నేతలు అంతర్వేది గూడెంలోని మృతుడు సంకురు నివాసానికి చేరుకుని, సంకురు చిత్రపటానికి నివాళులర్పించారు. సంకురు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిం చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే దేవుళ్ళని, కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఏ సమయం లోనైనా తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ యండ్రప్రగడ శ్రీనివాసరావు, జిల్లా రైతు కార్యదర్శి గద్దె అబ్బులు, ఆండ్రు శ్యామ్ కుమార్, మాజీ సర్పంచ్ పూసం ముక్కమ్మ, మనెల్లి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డిగూడెం శివాలయంలో కార్తీక ఆన్న సమారాధన

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని గోదావరి శబరిమల సంగమ తీరాన వడ్డీగూడెం గ్రామంలో వేలసియున్న శ్రీ సతి పార్వతి రుద్రకోటేశ్వరా స్వామి ఆలయంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా, కార్తీక అన్న సమారాధన భక్తులకు మహా అన్నదానం కార్యక్రమంనీ వి అర్ పురం గ్రామానికి చెందిన కడుపు రాము దంపతులు గురువారం నిర్వహించారు. ప్రతి ఏటా కడుపు రాము దంపతులు ఈ శివాలయం వద్ద అన్న సమారాధన నిర్వహిస్తూ ఉంటారు, అదేవిధంగా శివాలయం వద్ద నిర్వహించిన ఈ అన్న సమారాధనలో దాదాపు 5000 మంది భక్తులు హాజరై అన్నప్రసాదాలను భుజించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ప్రజలు పురప్రముఖులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే దార్శనికుడు- నులుకుర్తి నివాళి

ప్రజాభూమి,కాకినాడరూరల్

సమాన హక్కుల కోసం అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప దార్శనికుడని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వర్రావు అన్నారు. గురువారం కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జ్యోతి రావు పూలే కృషి గొప్పదని, ఆ మహనీయుడు అందించిన స్ఫూర్తితోనే ఈరోజు బలహీనవర్గాల వారు రాజకీయ, ఆర్థిక తదితర రంగాల్లో ఎంతో ముందుకు వెళు న్నారన్నారు. జ్యోతిబా పూలే సమాజాభివృద్ధికి చేసిన కృషే నిదర్శనమని, సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడని వెంకటేశ్వర్రావు కొనియాడారు. పూలే అడుగుజాడల్లోనే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే నడుస్తూ స్త్రీల విద్య కోసం కృషి చేసి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. నేడు సాధికారత కోసం మాట్లాడుకుంటున్నామని, వాటిని సాధించడం మన హక్కుగా గుర్తించాలని సమాజంలో ఆనాడే వీరిద్దరూ చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. అటువంటి మహనీయుల అడుగు జాడల్లో నడిచి పేదల అభివృద్ధి కోసం కృషి చేయాలని నులుకుర్తి వెంకటేశ్వర్రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కరప మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, నాయకులు మాసుమేను గంగయ్య, కోనా వెంకటలక్ష్మి, దమ్ము నూకరాజు, మల్లంపల్లి నారాయణ, మాసుమేను శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు
### ఐసిడిఎస్ సిడిపిఓ దుర్గాదేవి



ప్రజాభూమి, గొల్లప్రోలు

బాల్య వివాహాలను ఎవరైనా ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపిఓ దుర్గాదేవి స్పష్టం చేశారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బాల్య వివాహాల నిరోధక అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో దుర్గాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే జీవిత ఖైదు తో పాటు పలు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. యుక్త వయసు రాకుండా వివాహాలు జరిపించడం వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. చిన్న వయసులోనే బాలికలు గర్భవతి అయితే తల్లితోపాటు బిడ్డకు కూడా ప్రాణహాని ఉంటుందన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కుటుంబ సంబంధాలపై అవగాహన లేకపోవడం వల్ల అత్తవారింటి నుండి సమస్యలు ఏర్పడి ఆత్మహత్యలకు దారి తీయవచ్చునన్నారు. ప్రస్తుతం జరిగే 50% వివాహాలలో 17 శాతం మంది 15 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు జరిపిస్తున్నట్లు వెల్లడైందని తెలిపారు. బాల్య వివాహాల నిరోధానికి గ్రామ పెద్దలు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ బాల్యవివాహాలు జరిపిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు వీఆర్వోలను అప్రమత్తం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఎంపీడీవో స్వాతి, ఎస్సై రామకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్ రవికుమార్ పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో వర్మ ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో కొలువైయున్న శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హాజరైన వర్మ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ దుర్గాడ గ్రామంతో పాటు పిఠాపురం నియోజకవర్గ ప్రజల్లో దైవ భక్తి నిమిడీకృతమై ఉందన్నారు. అనేక గ్రామాల్లో ఆడపడుచులు ఎంతో భక్తీ శ్రద్ధలతో పూజలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దుర్గాడ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్ లతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వర్మ పేర్కొన్నారు. సాయిబాబా వారి ఆశీస్సులు దుర్గాడ గ్రామ ప్రజలకు వెళ్ళ వేళలా ఉండాలని, ప్రజలందరూ అష్టఐశ్వర్యలతో తులతూగాలని స్వామివారిని ప్రార్థించినట్లు వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు
### స్రవంతి ఆగ్రోస్ లైసెన్సు సస్పెన్షన్

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలులోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు టెక్నికల్ వ్యవసాయ అధికారులు గాయత్రీ దేవి, విజయలక్ష్మి, పిఠాపురం వ్యవసాయ శాఖ ఏడి పి స్వాతి స్థానిక తాటిపర్తి రోడ్ లోని స్రవంతి ఆగ్రోస్ లో తనిఖీలు నిర్వహించగా స్టాక్ రిజిస్టర్ కు, బిల్ బుక్ లకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీనిపై షాపు లైసెన్సును తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి కెవివి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## డ్రైవర్ కాలనీ లో శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడి దగ్గర కార్తీక మాసలో భారీ అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం డ్రైవర్ కాలనీ శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి కార్తీక మాస సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవానీలకు స్వామి మాల వేసే ప్రతి భక్తునికి ప్రత్యేకమైన స్థలము ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆడవారికి ప్రత్యేకంగా మరియు మగవారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది అని వారికి ఇబ్బంది కలగకుండా కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 5000 మంది పాల్గొన్నారు అని తెలిపారు.

# విద్యుత్ లైన్ ఏర్పాటుతో నేలకొరుగుతున్న వృక్షాలు

## పచ్చని చెట్ల నరికివేత పై గ్రామస్తుల ఆగ్రహం

ప్రజాభూమి,గొల్లప్రోలు

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి మొక్కలు నాటాలని ప్రచారం చేస్తుంటే మరో ప్రక్క విద్యుత్ లైన్ల ఏర్పాటు పేరుతో విద్యుత్ సిబ్బంది చెట్లను విచక్షణారహితంగా నరికి వేస్తుండటంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు మండలం కొడవలి, చెందుర్తి, తాటిపర్తి గ్రామాలలో 24 గంటల సింగల్ ఫేస్ విద్యుత్ సరఫరా నిమిత్తం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ లైన్ ఏర్పాటు నిమిత్తం రహదారికి ఇరువైపులా ఆహ్లాదకరంగా ఉన్న వృక్షాలను లైన్ల ఏర్పాటుకు అడ్డుగా ఉన్నాయంటూ నరికి వేస్తున్నారు. కొన్నిచోట్ల తమకు అడ్డు కాకపోయినా



చెట్లను నరికి వేసి కలపను తరలించుకు పోతున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా నీడనిచ్చి ఆహ్లాదకరంగా ఉండే చెట్లు మోడలుగా మారిపోవడంతో నీడ లేక రైతులు, వ్యవసాయ కూలీలుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా విద్యుత్ సిబ్బంది విచక్షణారహితంగా చెట్లను నరికి వేయడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న పరిధి మేరకే చెట్ల కొమ్మలను తొలగించి పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

### అసిస్టెంట్ ఇంజనీర్ వివరణ

మండల పరిధిలోని పలు గ్రామాలలో 24 గంటల విద్యుత్ సరఫరా నిమిత్తం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రామచంద్రరావు తెలిపారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉండటం వల్ల కొన్నిచోట్ల చెట్లను తొలగించవలసి వస్తుందని వివరణ ఇచ్చారు.

## డిజిటల్ అరెస్టులు వాస్తవం కాదు - ఎస్ఐ రామకృష్ణ

ప్రజాభూమి, గొల్లప్రోలు



డిజిటల్ అరెస్టులు వాస్తవం కాదని వీటిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు. బాల్య వివాహాల నిరోధక అవగాహన సదస్సులో భాగంగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాల బారినపడి ఎంతో మంది మోసపోతున్నారని తెలిపారు. ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియాలో జరిగే మాసాలపై యువత అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు,యువత వారి ఫోటోలను అప్లోడ్ చేయడం,గుర్తుతెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. ఫోటోలు మార్ఫింగ్ చేయడం ద్వారా దుండగులు సొమ్ములు డిమాండ్ చేయడంతో పాటు పలు రకాలుగా వేధించే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరగాళ్లు బ్యాంక్ సిబ్బంది, అధికారులు ఫోన్ చేస్తున్నట్లు మాట్లాడి ఈకేవైసీ,క్రెడిట్ కార్డ్,బ్యాంక్ అకౌంట్ వివరాలు తెలుసుకొని మన అకౌంట్ లో సొమ్ము కాళీ చేస్తారని పేర్కొన్నారు. ఒక్కొక్కసారి వీడియో కాల్స్,మెసేజ్లు పంపడం ద్వారా మోసం చేస్తారని వివరించారు. బ్యాంక్ సిబ్బంది క్రెడిట్ కార్డు,బ్యాంక్ అకౌంట్ తదితరు వివరాలు ఫోన్ ద్వారా అడగరని,ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి అడిగిన తెలపకూడదు అన్నారు. అలాగే మెసేజ్ లను ఓపెన్ చేయకూడదన్నారు. ఇటీవల ఆన్లైన్ లో పార్ట్ టైం జాబులు ఇప్పిస్తామని సొమ్ములు గుంజుతున్నారని అటువంటి ప్రకటనలు నమ్మి మోసపోవద్దని ఎస్ఐ తెలిపారు. లైక్లు,షేర్లు చేస్తే డబ్బులు వస్తాయని సైబర్ నేరగాళ్లు నమ్మిస్తారని కొద్దిపాటి నగదు ఖాతాలో వేయడం ద్వారా ఆశ కల్పించి తిరిగి మనతో పెద్ద మొత్తంలో సొమ్ములు కట్టించి అందినంత దోచుకుంటారని చెప్పారు. బాల్య వివాహాలు జరిపించడం, ప్రోత్సహించడం నేరమన్నారు. అటువంటి సంఘటనలు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు జరిపే పెద్దలు,మధ్యవర్తులు, వధూవరుల తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన పంచాయతనక్షత్రం



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం పి. నాయకంపల్లిలో శివ పంచాయతన క్షేత్రం శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ఘనంగా ప్రారంభించారు. సువర్ణ భారతి మహోత్సవంలో భాగంగా జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహా సన్నిధానం యొక్క 50వ సంవత్సర సన్యాస దీక్షను పురస్కరించుకొని ఏడాది పొడవునా జరుపుకునే ఉత్సవంలో భాగంగా తత్వం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గండేపల్లి మండలం నాయికంపల్లి గ్రామంలో నిర్మించబోతున్న శివ పంచాయతన క్షేత్రాన్ని శృంగేరి పీఠాధిస్వరులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ క్షేత్రంలోని సువర్ణ భారతీ గోశాల, సువర్ణ భారతి పాటశాల, సువర్ణ భారతీ ప్రవచన మంటపములను ప్రారంభించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రవచనాలు విన్నారు. అనంతరం భారీ అన్న సమారాధనలో అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, చైతన్య కళాశాల అధినేత చైతన్య రాజు, చారిటబుల్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస బంగారయ్య శర్మ, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, గ్రామ నాయకులు మలిరెడ్డి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ దేవికి సారె సమర్పించిన ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ నెయ్యిలి పేటలో నిర్వహిస్తున్న గౌరీదేవి ఉత్సవాల్లో భాగంగా ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య గౌరీ సాంబశివులను దర్శించుకుని అమ్మవారికి సారె గురువారం సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులతో ముచ్చటించి మత్స్యకార సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు,ఆలయ కమిటీ సభ్యులని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గౌరీ సాంబశివుల నిమజ్జన కార్యక్రమం డిసెంబర్ 14 వ తేదిన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలమండ దుర్గాప్రసాద్,బూరెల సత్తిబాబు, చల్లా గణేష్,బోధ చిరంజీవి , బెల్లాన శీను,కడిమిశెట్టి వాసు , జామి ఆదినారాయణ,బూడి సూరిబాబు,తురోతు సత్యనారాయణ, ఆంబోతు రామారావు,తూరోతు గుర్రయ్య, గణపతి,మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నింపేట జీడి పిక్కల కార్మికులు వినూత్న నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు మూసివేసిన ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని కోరుతూ గురువారం సాష్టాంగ నమస్కారాలతో వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రత్తిపాడు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఫ్యాక్టరీని నమ్ముకుని పనిచేస్తున్న 409 మంది కార్మికులు ఫ్యాక్టరీని మూసేయడం వల్ల ఉపాధి కోల్పోయారన్నారు. ఎక్కడికి పోవాలా తెలియక కార్మికులు ఫ్యాక్టరీ ముందే గత 13 రోజులుగా అనేక విధాల ఆందోళనలు చేపడుతున్న యాజమాన్యం గాని ప్రభుత్వం గానీ కనీస చర్యలు చేపట్టక పోవడం



దురదృష్టకరమన్నారు. ఆందోళన చేస్తున్న కార్మికులను సిఐటియు గొల్లప్రోలు మండల కార్యదర్శి ఓరుగంటి నందేశ్వరరావు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అని శెట్టి వీరబాబు, కె చక్రధర్, ఎం చంటి, సిహెచ్ గోవింద్,ఎస్ విజయలక్ష్మి, టి దేవి, బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు ఉన్నారు.

## అనంత శ్రీ విధు శేఖర భారతీ మహాస్వామి ఆశీస్సులు స్వీకరించిన యనమల దంపతులు





ప్రజా భూమి తుని

తుని మండలం కుమ్మరిలోవ తపోవనంలో శ్రీ శృంగేరి జగద్గురు శంకరాచార్య మహా సంస్థాన ఉత్తరాధికారులు అనంత శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి సందర్శించారు తపోవనం పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో భారతీ స్వామీకి మంగళవాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన శాసనమండలిలో అధికార పక్ష నేత యనమల రామకృష్ణుడికి తపోవనం నిర్వాహుకులు స్వాగతం పలికారు. అనంతరం భారతీ స్వామి రాజరాజేశ్వరి మాతకు విశేష పూజలు గావించారు. యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు భారతీ స్వామి ఆశీస్సులు పొందారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## శంఖవరంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలకు వేళాయే....

ప్రజాభూమి శంఖవరం :

శంఖవరంలో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టిమహోత్సవాలకు అంకురార్పణచేశారు. ఈనెల 28వ తేదీ నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు జరిగే ఉత్సవంలో మొదటి ఘట్టమైన పందిరి రాట ఉత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. 14వ వార్షికోత్సవ షష్టి మహోత్సవం సందర్భంగా ఆలయం వద్ద 10వ సప్తాహ మహోత్సవం నిర్వహిస్తున్నారు. సప్తాహ మహోత్సవం పరస్కరించుకుని ఆలయ అర్చకులు సాయికుమార్ శర్మ ఆలయ ప్రోత్సాహకులు దాసరి లోవరాజు శ్రీమతి కనకలక్ష్మి దంపతులిచే అఖండ దీపారాధన, కలశస్థాపనతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సప్తాహ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి లోవరాజు మాట్లాడుతూ సప్తాహ కార్యక్రమం ఆలయం వద్ద వారం రోజులపాటు జరుగుతుందని సుమారు 40 గ్రామాలకు చెందిన భజన బృందాలు పాల్గొని భక్తి గీతాలు ఆలపిస్తారని, డిసెంబర్ 7వ తేదీన ఆలయం వద్ద మహా అన్నదానం నిర్వహించి రాత్రికి స్వామి, అమ్మవార్లకు భక్తుల సమక్షంలో దివ్య కళ్యాణం వైభవంగా నిర్వహిస్తామన్నారు. షష్టి మహోత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. గురువారం ఆలయం వద్ద నిర్వహించిన భజన బృందానికి కీర్తిశేషులు దాసరి మాణిక్యాలు శ్రీమతి అమ్మాజీ దంపతుల కుటుంబ సభ్యులు అన్న ప్రసాదం దాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దాసరి వీర వెంకట సత్యనారాయణ శ్రీమతి నాగ శివ పార్వతి దేవి, బొర్రా శ్రీను, రేలంగి సత్యనారాయణ, వెలుగుల రాంబాబు, జట్లలక్ష్మణరావు, పాలపర్తి సత్యనారాయణ,మరోతు వీరబాబు,గుడివాడ సూరిబాబు, అద్దాల రమణ,అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు



## కాజులూరు ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఉప విద్యాశాఖాధికారి!




ప్రజాభూమి , రామచంద్రపురం.

కాకినాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎన్. వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా మధ్యహ్నాబోజన పథకం అమలు తీరును పర్యవేక్షించిన అనంతరం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. పదవ తరగతి విద్యార్థులను మోటివేట్ చేయడమే కాకుండా వారికి అన్ని సబ్జక్ట్ లలో కీలకాంశాలను గుర్తుచేశారు. ఈసమస్త సృష్టికి మూలం సూర్యుడు అని అతని తరువాత అందరికీ కల్పతరువులు మొక్కలు అంటూ వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు .ప్రధానమంత్రిమోది పిలుపు ఇచ్చినట్లు ఈ దేశంలో గల 140 కోట్ల మందిలో కనీసం 100 కోట్ల మంది తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి నట్లయితే మన భారత దేశం సస్యశ్యామలంగా మారుతోందని విద్యార్థులలో ప్రేరణ కలిగించారు. అనంతరం పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించి చక్కని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించిన ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తిని ఈసంధర్భంగా అభినందించారు. పదవ తరగతి పరీక్షలలో గత సంవత్సరం మాదిరిగా ఉత్తమ ఫలితాలను సాధించాలని దిశానిర్దేశం చేసారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన మాకే నామ్ పర్ ఏక్ పేడ్(అమ్మ పేరు తో ఒక చెట్టు) కార్యక్రమంలో భాగంగా మొక్క నాటి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. పాఠశాలలో పరిశుభ్రత – పచ్చదనం స్పష్టంగా కానరావడంతో ప్రధానోపాధ్యాయులకు కితాబునిచ్చారు.

## సీనియర్ పాత్రికేయులు వెంకటరమణకి పితృవియోగం !

ప్రజాభూమి, రామచంద్రపురం.



సీనియర్ పాత్రికేయుడు గవర వెంకటరమణ తండ్రి గవర సూర్య నారాయణ (73) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున కన్ను మూశారు. ఈయనకు భార్య సత్యవేణి,ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం కాగా మృతుడు సూర్యనారాయణ పెద్దకుమారుడు వెంకటరమణ పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. సూర్యనారాయణ మరణం పట్ల రామచంద్రపురం పట్టణం, మండలానికి చెందిన పలువురు అధికారులు, రాజకీయ ప్రముఖులు విచారం వ్యక్తం చేసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తంచేశారు .

## సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే!




ప్రజాభూమి, రామచంద్రపురం.

భారతదేశ ప్రథమ సామాజిక తత్వవేత్త, అంటరా నితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని నియోజకవర్గం ఎం.బీ.సీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. గురువారం యాట్ల ఆధ్వర్యంలో పూలే 134వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న పూలే దంపతులు విగ్రహాలకు ప్రజా సంఘాలు సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, కొత్తపల్లి దుర్గా ప్రసాద్, కోసనా కామేశ్వరరావు, నేదునూరి సూరిబాబు, మేడిశెట్టి శ్రీనివాస్, గారోజు సూరిబాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24 న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ స్థాపించారని తెలిపారు. నూతన పార్లమెంటు ఆవరణలో పూలే విగ్రహంగా ఏర్పాటు చెయ్యాలని, రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో పూలే స్మృతి వనం ఏర్పాటు చెయ్యాలని, పూలే జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిళ్ళకుర్తి స్వామి, కణితి రాంబాబు, ఎస్.సాయిబాబు, వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.


## అట్టహాసంగా ఆల్టోస్ డ్రింక్ అధినేత జగన్నాధ వర్మ పుట్టినరోజు రోజు వేడుకలు!

### - పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు.



ప్రజాభూమి,రామచంద్రపురం.

మంచితనానికి మారు పేరు నిగర్వి స్నేహశీలిగా అందరి మన్ననలను పొందుతున్న ఆర్టోస్ ఫ్యాక్టరీ అధినేత అడ్దూరి జగన్నాధరాజు వర్మ పుట్టినరోజు వేడుకలు రామచంద్రపురం పట్టణంలో ఆయన స్వగృహం నందు ఘనంగా జరిగాయి. దీంతో ఆయన అభిమానులు, పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు, తరలివెళ్ళి సాలువాలు కప్పి పూలమాలవేసి ,బొకేలు అందజేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా కేక్ ని కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని అభిమానులు ప్రముఖులు తమ అభిమానాన్ని చాటుకున్నారు . ఈ పుట్టినరోజు సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి, కొండేపూడి సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు, బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, కోన రామారావు,కరెడ్ల రాజేశ్వరరావు, నాగిరెడ్డి వెంకన్న, చింతపల్లి ప్రసాదు, శాఖ వీరన్న, రామచంద్రపురం పట్టణ ప్రముఖులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు.



## పి హెచ్ సి లలో మెరుగైన సేవలు అందించాలి

### దోసకాయలపల్లి పి హెచ్ సి ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టరు ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకి మెరుగైన సేవలు, చికిత్సా విధానాలు అందుబాటులో ఉండేలా క్షేత్ర స్థాయి సిబ్బంది పని తీరు ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం ఉదయం స్థానిక పి హెచ్ సి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రికి వైద్య సేవలు నిమిత్తం వొచ్చిన వారితో సంభాషించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. పి హెచ్ సి లో ఏ ఎన్ ఎం లు ఎందుకు ఉన్నారో అడిగి తెలుసుకోవడం తో పాటు, వారు సేవలు అందించే గ్రామాల వివరాలు, అక్కడ ఎంత మంది గర్భిణీలు బాలింతలు ఉన్నారు, వారి అంద చేస్తున్న వైద్య అనుబంధ సేవల వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లడుతూ, ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన చికిత్స అందించడం కోసం తగిన మౌలిక వసతులు కల్పించడం తో తదనుగుణంగా పరికరాలను కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేపధ్యంలో గర్భిణీ



స్త్రీలకు నార్మల్ డెలివరీ అయ్యేందుకు కావలసినవి సూచనలను సలహాలను ఇవ్వడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. కొందరు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స కోసం సిఫార్సు చేస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. మీ ఆధ్వర్యంలో పనిచేసే ఉద్యోగుల పనితీరు పర్యవేక్షణా బాధ్యత మీపై ఉందనే విషయం కలెక్టరు గుర్తు చేశారు. ప్రతి ఒక్క డెలివరీ కేసు ను మొదటి నుంచి పర్యవేక్షణా చెయ్యడం లో వారి ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేసే అవకాశం ఉందని, ఆమేరకు వైద్య సేవలు అందించే బాధ్యత మనందరిపై ఉందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. పి హెచ్ సి వైద్యాధికారి డా వి. కోటేశ్వరరావు ఆసుపత్రిలో అందచేస్తున్న సేవలను వివరించారు. ఆసుపత్రి వైద్యులు గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది అందించే సేవల వివరాలు తెలుసుకోవడం, వాటి రికార్డుల నిర్వహణ పై జూమ్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ నేపధ్యంలో సిబ్బంది రావడం జరిగిందన్నారు.

## బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులు జ్యోతీరావు పూలే

### జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించిన....జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులని జ్యోతీరావు పూలే అని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు పేర్కొన్నారు.గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముఖం ద్వారం వద్ద హాలో జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, డిఆర్ఓ సీతారామమూర్తి తో కలసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతీరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులన్నారు. విద్య, సామాజిక సంస్కరణలు, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి



మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడని, తన జీవితాంతం బాలికల విద్య కోసం పోరాడరన్నారు. అభాగ్యులైన పిల్లల కోసం అనాథాశ్రమాన్ని ప్రారంభించి సమాజాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.ఎన్ జ్యోతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్య రమేష్,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్సైజ్ ఆధ్వర్యంలో దాడులు డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దాడులు

### మూడు వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం - డి ఈ పి వో సిహెచ్ లావణ్య

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గురువారం డ్రోన్ ద్వారా సర్వే చేపట్టి అక్రమంగా నిలవ ఉంచిన బెల్లం ఊట ను గుర్తించి ధ్వంసం చెయ్యడం జరిగిందని జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య తెలియ చేశారు.రాజమహేంద్రవరం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ నార్త్, సౌత్ స్టేషను పరిధిలోని బృందాలతో కలిసి గోంగూర లంక, వెంకటనగరం లంక, పిచుక లంక, బొబ్బిలి లంక వద్ద డ్రోన్ ఉపయోగించి సంయుక్త దాడులు నిర్వహించామనీ తెలిపారు. .ఉత్తర



మరియు దక్షిణ స్టేషన్ పరిమితుల్లో మరియు 1800 లీటర్లు ,150 కిలోల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా దేవరపల్లి స్టేషన్ పరిధిలో 1200 లీటర్ల బెల్లం ఊట ను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా బెల్లం



ఊట నిల్వలు ఉంటే సమాచారం అందించి సహకరించాలని, అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వెనుకబడిన తరగతులకు హక్కుల కోసం స్త్రీవిద్య కోసం అహర్నిశలు పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే

### కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

వెనుకబడిన తరగతుల హక్కుల కోసం, స్త్రీ విద్యా కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కూడలి వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావం ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే అంటరాని వారికి, అట్టడుగు వర్గాల ప్రజలకు, సాంఘిక న్యాయం కోసం సమాన హక్కుల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించిన గొప్ప వ్యక్తిని అన్నారు. వెనుకబడిన తరగతుల హక్కుల కోసం, స్త్రీ విద్యా కోసం ఆయన అహర్నిశలు పోరాడి అత్యున్నత సేవలు అందించారని ఆయన తెలిపారు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర



సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, కాకినాడ డివిజన్ సహాయ బీసీ సంక్షేమ అధికారి ముత్యాల సుబ్బారావు, జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయ పర్యవేక్షకులు మరియు వసతి గృహా సంక్షేమ అధికారి గోవాల సతీష్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కుటుంబంలో భాగస్వాములం అవుదాం :డా. చప్పిడి .



ప్రజాభూమి, రామచంద్రపురం.

ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యమైన తెలుగుదేశం పార్టీ కుటుంబంలో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకుని భాగస్వామ్యులౌదామని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు.ఈమేరకు గురువారం కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెం హై స్కూల్ రోడ్డులో తెలుగుదేశం సీనియర్ నాయకులు కొప్పిశెట్టి నాగబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీర్చే విషయాల్లో ముందుంటుందని అలాగే ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీలో



మనం సభ్యులం అవడం వల్ల మనం పొందే ప్రయోజనాలు కూడా ఎంతో ఉన్నతంగా ఉంటా యని తెలిపారు ఈ సభ్యత్వం రెండు సంవత్సరాలకు గాను వంద రూపా యలు చెల్లించి నట్లయితే సభ్యత్వం తీసుకున్న వ్యక్తి కి ప్రమాద బీమా రెండు లక్షల నుండి 5లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుందిఅని అన్నారు, అలాగే తెలుగుదేశం పార్టీకి సభ్యత్వం ద్వారా మన మద్దతు లభిస్తుందని కాబట్టి అందరూ తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశరావు, టేకుమూడి ప్రసాద్, కాదా ప్రసాద్ ఇంద్రపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ఔషధ అభివృద్ధి సులభం



ప్రజాభూమి, రామచంద్రపురం

నూతన ఔషధ అభివృద్ధిలో కృత్రిమ మేధకు ప్రాధాన్యం బాగా పెరిగిందని, తద్వారా ఔషధ అభివృద్ధి సులభతరమవుతుందని ఐ.ఐ.టి. తిరుపతి కి చెందిన ప్రొఫెసర్ రవి శంకర్ అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల మరియు జె.న్. టి. యునివర్శిటి అనంతపురం సంయక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో నాల్గవ రోజున రవి శంకర్ వక్తగా హాజరయ్యారు. మరో వక్తగా హాజరైన పద్యావతి పాలిటెక్నిక్ కాలేజ్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని, అందుకు అధ్యాపకులు సహకారం అందించాలని తెలిపారు. ఈ ప్రోగ్రాంలో వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు, కళాణశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ జ్యూతి బసిని పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఎమ్మెల్యే కందుల కు రూ లక్ష చెక్కు అందజే న. రీడింగ్ రూమ్ సభ్యులు




ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం వరద బాధితుల సహాయార్థం ఎస్సి వి కే ఎస్ సి వి కే రీడింగులు నిలయం ఆధ్వర్యంలో రూ. లక్ష చెక్కును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని గురువారం వారి కార్యాలయంలో రీడింగ్ రూమ్ కమిటీ ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కమిటీ సభ్యులు పఠాన్ హుస్సేన్ ఖాన్, ఆర్ కె జి నరసింహం తదితరులు కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, మాలపాటి వెంకటరెడ్డి, ఇనుపకోల్ల నాగరాజు తదితర రీడింగ్ రూమ్ సభ్యులు పాల్గొన్నారు

# సాంఘిక విప్లవకారులు జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం బీసీ భవన్ లో నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎల్పి యాదవ్ వ ా ట ్ల ా డ ు త ా మ హ ి ళ ల కో స ం ప్ర త్యే క పాఠశాలలను ఏర్పాటు చేసినటువంటి నిరక్షరాశు ్యరాలైన తన భార్య సావిత్రిబాయి పూలేకు తానే చదువు నేర్పిఆమెనుమొట్టమొదటి భారతదేశపు మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారు..మతం ద్వారా తాము ఎంత మోసానికి గురవుతున్నామో బడుగువర్గాలకు తెలియజేయడానికి తృతీయ రత్న వంటి నాటకాలు అనేక కవితలు రచించారు. ఆయన రచించిన "గులాం గిరి వంటి గ్రంథాలు సమకాలిన సమాజపు పోకడలకు అద్దంప. వితంతువులకు అనాథ మహిళలకు శిశువులకు శరణాలయాలు స్థాపించారు.. జ్యోతిబాపూలే దంపతులు అన్ని వర్గాల విజ్ఞాన వికాసాల కోసం "సత్యశోధన సమాజం" వంటి సంస్థలను స్థాపించారు. ప్రముఖ కార్మిక ఉద్యమ పితామహుడు అయినటువంటి "లోకండే "వంటి వారు పూలే కి అనుచరులుగా మారారు.పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ బీసీ సంఘం అధ్యక్ష, కోశాధికారులు గోసు వెంకట సుబ్బారావు యాదవ్, చంద్రగిరి పురుషోత్తం మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని శాశ్వత భవనంలో ఏర్పాటు చేయడానికి కృషిచేయవలసిందిగా పత్రిక ముఖంగా మనవి చేశారు. జ్యోతిబాపూలేకునివాళు లర్పించినటువంటి వారిలో మెట్ల చెంచయ్య యాదవ్,సంగావెంకటయ్య,ఆంకారావు,రాంబాబు ముదిరాజ్, నాగం రామకృష్ణ వెంకటేష్, కే శివ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## బీసీ భవన్ లో జ్యోతి బాపులే వర్ధంతి కార్యక్రమం




మార్కాపురం పట్టణంలోని బీసీ భవన్ లోసాంఘిక విప్లవకారులు జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ు.జ్యోతిబాపూలే కు నివాళులర్పించినటువంటి వారిలో మెట్ల చెంచయ్య యాదవ్,సంగా వెంకటయ్య,ఆంకారావు,రాంబాబు ముదిరాజ్, నాగం రామకృష్ణ వెంకటేష్, కే శివ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలను తనికీ చేస్తున్న ఏ.ఓ

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలని తనికీ చేసిన మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు గారు. ఎరువులు, మరియు విత్తనాల దుకాణాల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన యం. ఆర్.పీ ధరలకు మాత్రమే ఎరువులను అమ్మాలని,స్టాక్ బోర్డ్ ప్రదర్శించాలని, రిజిస్టర్ వీలు నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలియజేసారు. రైతులకు అమ్మకాలు జరిపిన వాటికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి మేరకు అనుమతి పత్రాలు ఉన్నటువంటి బయో మందులనే అమ్మాలని తెలియజేసారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అమ్మకాలు జరిపిన రిజిస్టర్ లు, స్టాక్ బోర్డులను సక్రమంగా నిర్వహించకపోయిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడం జరిగింది.



# నారావారిపల్లెలో ఘనంగా నారా రామ్మూర్తి నాయుడు పెద్దకర్మ వేడుకలు..!

## నారారామ్మూర్తినాయుడుకి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు, నారా లోకేష్, రాష్ట్రమంత్రులుఎమ్మెల్యేలు,ఎంపీలు,టిడిపినాయకులు..



ప్రజా భూమి,చంద్రగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు శుభస్తీకరణ, సంస్మరణ కార్యక్రమాలు నారావారిపల్లి లో గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు స్వగృహం నుండి పెద్దకర్మ కార్యక్రమాలు నిర్వహించేందుకు నారా రోహిత్ నారా గిరీస్ లు రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలతో రామ్మూర్తి నాయుడు తనయుడు పూజ సామాగ్రి ని రామ్మూర్తి నాయుడు స్మారక ఘాటు ( సమాధి) వద్దకు దాయాదులతో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు వెళ్లారు. అక్కడ బ్రాహ్మణులచే పెద్దకర్మ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నారా రామ్మూర్తి నాయుడు స్మారక ఘాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా రామ్మూర్తి నాయుడి చిత్రపటానికి పలువురు నివాళు లు..సీఎం చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు శుభస్తీకరణ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, వివిధ రాజకీయ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో హాజరైనారు. నారావారిపల్లెలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటాన్ని ఏర్పాటుచేసి సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. ఈ సంస్మరణ సభలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటాన్ని వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. స్వర్గీయ





నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, వలగపూడి అనిత, సవిత, బీసీ జనార్దన్, మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, మాజీమంత్రి, దేవినేని ఉమా., బుద్దా వెంకన్న. ఎన్ అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, డాక్టర్ మురళీమోహన్, డాక్టర్ థామస్, ఆదిమూలం, బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గురుజాల జగన్మోహన్ నాయుడు, గాలి భాను ప్రకాష్, కంచర్ల శ్రీకాంత్, వైసీపీ ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం,, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి,జిల్లా అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నారావారిపల్లెలో గట్టి బందోబస్తు..

సీఎం చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు పెద్దకర్మ క్రియల సందర్భంగా అనంతపురం రేంజ్ డిఐజి షిమూషి బాజ్ పేయ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు నేతిత్వంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏ రంగంపేటు-నారావారిపల్లికి మధ్యలో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి విఐపి ల వాహనాలను మాత్రమే నారావారిపల్లిలోకి అనుమతించారు. మిగిలిన వారిని వాహనాలను చెక్ పోస్ట్ పక్కన ఏర్పాటుచేసిన స్కూటర్, కార్ పార్కింగ్ల వద్ద వాహనాలను పెట్టించి ప్రజలనునారావారి పల్లిలోకిఅనుమతించారు.

### మూడు చోట్ల భోజనం ఏర్పాట్లు..



నారా రామమూర్తి నాయుడు పెద్దకర్మ కార్యక్రమాలకు హాజరైన ప్రజలకు శాఖాహారముతో కూడిన భోజనాలను మూడు ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. వీఐపీలకు ప్రత్యేకంగా భోజనశాలను ఏర్పాటు చేశారు. దీంతో భోజనశాల వద్ద ప్రశాంతంగా కార్యక్రమం ముగిసింది.అనంతరం నారావారిపల్లి సమీపంలోని శేషాపురం శివాలయమును కుటుంబ సభ్యులతో కలిసిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు ఉండవల్లి లోని స్వగృహానికి తిరుగు ప్రయాణం అవుతారని సమాచారం.

# పాతగయ క్షేత్రంలో మహా శివుని దర్శించుకున శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పాతగయ క్షేత్రంలో శ్రీ ఉమా కుక్కుటేశ్వర సమేత రాజరాజేశ్వరి అమ్మవార్లను వదో శక్తి పీఠం పురోహితిగా దేవివార్లను ప్రత్యేక పూజలు చేసిన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం వారు , దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం, శృంగేరి, జగద్గురు శ్రీ విధుశేఖర భారతి వారు తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం పి.నాయకంపల్లి సువర్ణ భారతీ గోశాల ప్రారంభమునకు విచేయుచున్న సందర్భముగా దేవదయ ధర్మదాయ శాఖ, ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం పిఠాపురం, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయా క్షేత్రము సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ గారు మరియు దేవస్థాన వేద పండితులు జగద్గురు శ్రీ విధుశేఖర భారతి స్వామి వారికి దర్శించి అమ్మవారి చిత్రపట్టం అందజేసీ జగద్గురు శ్రీ విధుశేఖర భారతి స్వామి వారి ఆశ్వీరవచ్చనములు పొందడమైనదని దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ గారు తెలియజేసీయున్నారు.,




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో కార్తీకమాసం సందర్భంగా పిఠాపురం పాత గేయ క్షేత్రం లో శ్రీ ఉమా కుక్కుటేశ్వర రాజరాజేశ్వరి సమేతం అమ్మవార్లను మరియు పదవ పురోహితిగా దేవి అమ్మవార్లను గురువారం నాడు శ్రీ శ్రీదక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం, శృంగేరి, జగద్గురు శ్రీ విధుశేఖర భారతి వారు ది : 28-11-2024 వ తేదీన తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం పి.నాయకంపల్లి సువర్ణ భారతీ గోశాల ప్రారంభ మునకు విచేయుచున్న సందర్భముగా దేవదయ ధర్మదాయ శాఖ, ఉ న్న తా ధి కా ర ు ల ఆదేశముల ప్రకారం పిఠాపురం, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయా క్షేత్రము సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ గారు మరియు దేవస్థాన వేద పండితులు జగద్గురు శ్రీ విధుశేఖర భారతి స్వామి వారికి దర్శించి అమ్మవారి చిత్రపట్టం అందజేసీ జగద్గురు శ్రీ విధుశేఖర భారతి స్వామి వారి ఆశ్వీరవచ్చనములు పొందడమైనదని దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలియజేసీయున్నారు.

# తూర్పు - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి పంపించండి

## ఉపాధ్యాయ, అధ్యాపక ఓటర్లకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

డిసెంబర్ 5వ తేదీన జరగబోతున్న తూర్పు - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపక ఓటర్లందరూ తనను బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాలని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు.గురువారం సాయంత్రం కచేరి పేటలో గల యుటిఎఫ్ జిల్లా కార్యాలయమైన వి. సూర్యనారాయణరాజు టీచర్స్ హెూం లో గోపిమూర్తి మీడియా తో మాట్లాడారు. తనను శాసనమండలి కి పంపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతానని, ప్రజాసంఘాల ఉద్యమాల వాణిని మండలిలో వినిపిస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చరిత్ర లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ల వారసుడిగా నిజాయితీ గా, అభ్యుదయ విలువలకు కట్టుబడి, చిత్తశుద్ధి గా ప్రజాపక్షం వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర




కార్యదర్శి టి. అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రవి చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు కెవివి నగేష్, అసోసియేట్ అధ్యక్షులు బి. నాగమణి, వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే దార్శనిక వర్ధంతి కార్యక్రమాల్లో నులుకుర్తి నివాళి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

సమాన హక్కుల కోసం అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప దార్శనికుడని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వర్రావు అన్నారు. గురువారం కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జ్యోతి రావు పూలే కృషి గొప్పదని, ఆ మహనీయుడు అందించిన స్ఫూర్తితోనే ఈరోజు బలహీనవర్గాల వారు రాజకీయ, ఆర్థిక తదితర రంగాల్లో ఎంతో ముందుకు వెళ్తున్నారన్నారు. జ్యోతిబా పూలే సమాజాభివృద్ధికి చేసిన కృషే నిదర్శనమని, సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడని వెంకటేశ్వర్రావు కొనియాడారు. పూలే అడుగుజాడల్లోనే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే నడుస్తూ స్త్రీల విద్య కోసం కృషి చేసి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. నేడు సాధికారత కోసం మాట్లాడుకుంటున్నామని, వాటిని సాధించడం మన హక్కుగా గుర్తించాలని సమాజంలో ఆనాడే వీరిద్దరూ చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. అటువంటి మహనీయుల అడుగు



జాడల్లో నడిచి పేదల అభివృద్ధి కోసం కృషి చేయాలని నులుకుర్తి వెంకటేశ్వర్రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కరప మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, నాయకులు మాసుమేను గంగయ్య, కోనా వెంకటలక్ష్మి, దమ్ము నూకరాజు, మల్లంపల్లి నారాయణ, మాసుమేను శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలను పాటిస్తే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చు

### కాకినాడ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రోడ్డు ఆక్సిడెంట్ లు తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు కాకినాడ ఎస్డీపివో రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్ 1అండ్ 2 ఇన్స్పెక్టర్లు యన్ రమేష్, డి రామారావు ట్రాఫిక్ ఎస్సై వెంకటరత్న%శీ%తో కాకినాడ రామకోస సెంటర్ వద్ద ఉన్న "శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ" విద్యార్థులకు,ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన, హెల్మెట్ వాడకం పైన మరియు సైబర్ నేరాల గురించి గురువారం అవగాహన కల్పించారు..ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు మరియు 1930 కాల్స్" యొక్క ఉపయోగాలు గురించి ( ఆన్ లైన్ మోసాలు, పేక్ లోన్ మోసాలు, ఆన్లైన్ లో జాబ్స్ వర్క్స్, డిజిటల్ అరెస్ట్) మరియు "112 కాల్" యొక్క ఉపయోగాలు గురించి అవగాహనను వీడియో రూపములో విద్యార్థిని, విద్యార్థులులకు అవగాహన కల్పించారు.తదుపరి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబసభ్యులకు మరియు తల్లి తండ్రులకు తెలియజేయాలనీ, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు,జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధంగా దాటాలి,ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ఉపయోగములు వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, అవగాహనను వీడియో రూపములో విద్యార్థిని, విద్యార్థులులకు అవగాహన కల్పించారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత..

### -జిల్లా కలెక్టర్ షణ్మోహన్



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లాలో విద్యార్థిని, విద్యార్థులలో మరియు ప్రజలలో సైబర్ నేరాల గురించి చైతన్యం తీసుకురావడానికి, కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు ఆధ్వర్యంలో పటవల పైడా కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో,కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, కోరంగి ఎస్ఐ,సిబ్బంది పాల్గొన్నారు. డిజిటల్ అరెస్ట్,స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఎంప్లాయిమెంట్ ఫ్రాడ్, కేవైసీ ఫ్రాడ్స్.వివిధ సైబర్ నేరాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు మరియు పోస్టర్‌లు చూపించారు.ఇవి వాట్సాప్ గ్రూపులు మరియు ఇతర ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సోషల్ మీడియాలో ప్రసారం చేయబడతాయని తెలియజేశారు.




# మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

### మున్సిపల్ చైర్మన్ డా. వల్లెపు వరప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహణ

### వాడి వేడిగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డా. వల్లెపు వరప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావే శాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి తొలిసారి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యా రు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలో చేపట్టబోయే పనుల అజెండాను వినిపించారు ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, పైప్ లైన్లు ఏర్పాటు, వీధి దీపా ల మరమ్మత్తులు పై చర్చ సాగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ కలిసి కట్టుగా పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.తాగునీరు సక్రమంగా అందడం లేదని,వీధి దీపాల నిర్వహణ పట్టించుకునే నాథుడే కరువయ్యారని, వైకాపా ఐదు సంవత్సరాల పాలనలో వీధిలైట్ల నిర్వహణ తీసుకోకుండా ఎందుకు ఉన్నారని ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు.పులివెందుల మున్సిపాలి టీ అభివృద్ధికి తాను కూడా సహకరిస్తానన్నారు. పులివెందులలో అత్యవసర అభివృద్ధి పనులకు ఎంత నిధులు కావాలో తమకు తెలియజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో టిడ్కో గృహాల కోసం లబ్ధిదారులు చెల్లించిన సొమ్మును వెంటనే వెనక్కి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు దీంతో మున్సిపల్ చైర్మన్ టిడ్కో గృహాల కోసం డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు జగనన్న హౌసింగ్ కాలనీలో ఇండ్లు మంజూరైన దాంట్లో అమౌంట్ జమ చేయడం జరిగిందని, జగనన్న కాలనీలో ఇల్లు మంజూరు కాని వారికి ప్రభుత్వ అనుమతి ప్రకారం అందజేయడం జరుగుతుందని బదులిచ్చా రు. అలాగే జగనన్న కాలనీలోని గృహాలు పూర్తి అయ్యేలా నిధులు తీసుకురావాలని చైర్మన్ ఎమ్మెల్సీను కోరారు.

**తన ఇంటికి రెండుసార్లు ఇంటి పన్ను చెల్లించా!**

పట్టణంలోని మున్సిపల్ బిల్ కలెక్టర్ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని తన ఇంటికే తాను రెండుసార్లు ఇంటి పన్ను చెల్లించానని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి బిల్ కలెక్టర్ ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇంటి పన్ను చెల్లించాలి అని బిల్ కలెక్టర్ అడిగితే డబ్బు ఇచ్చానని కానీ దొంగ రసీదులు తనకు అందించి చెల్లించినట్లు చూపించారని ఆయన తెలిపారు చేసేది ఏమీ లేక మరో బిల్ కలెక్టర్కు ఇంటి పన్ను చెల్లించానన్నారు తననే మోసం చేశారని సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని ఆయన అధికారులను ప్రశ్నించారు.

**బ్రాహ్మణ పల్లె గ్రామంలో గృహాలకు డోర్ నెంబర్లు ఏర్పాటు చేయాలన్న మూలి మహేశ్వర్ రెడ్డి**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చాలా గృహాలకు డోర్ నెంబర్లు లేవని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గృహాలకు డోర్ నెంబర్లు కేటాయించలేదని 30 వ వార్డు కౌన్సిలర్ బ్రాహ్మణ పల్లె మూలిమహేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు తమ గ్రామం పై మున్సిపల్ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని, వారికి అనుకూలంగా ఉన్నవారికి డోర్ నెంబర్లు కేటాయిస్తున్నారని కౌన్సిల్ సమావేశంలో తీవ్ర ఆసహనానికి గురి అయ్యారు దీంతో కమిషనర్ కౌన్సిలర్ మధ్య తీవ్ర వాదోపవాదనులు జరిగాయి ఆ గ్రామంలో గ్రామ కంఠం భూమిలో గృహాలు నిర్మించారని జిల్లా కలెక్టర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తానని కమిషనర్ రాముడు కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి కి హామీ ఇచ్చారు.

## మాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు

### పూలే ఆశయాలకు విరుద్ధంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందన్న వైకాపా నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప లు అన్నారు గురువారం పట్టణంలోని భాకరాపురం లోని వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో మహాత్మజ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ ఛైర్మన్ హాఫీజ్,, కౌన్సిలర్, జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు పూలమాల వేసి జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే జోహార్ అనే నినాదాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. భారతదేశంలో కుల నిర్మూలన,కుల వివక్షతపై రాజీలేని పోరాటం చేసిన సామాజిక విప్లవ పోరాట యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఆ మహనీయుని ఆశయాలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు ఈనాడు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో 11 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడుతున్నారన్నారు అలాగే వడ్డెర సామాజిక వర్గానికి ఒక్క కార్పొరేషన్ పదవి కూడా ఇవ్వకపోగా బీసీలను అనగదొక్కడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంద న్నారు అణగారిన వర్గాల సంక్షేమాన్ని గాలికోది లేయడంమే కాక రాష్ట్రంలో మహిళలపై, మైనర్ బాలికలపై జరుగుతున్న అఘయాత్యాలపై చర్యలు చేపట్టకుండా సోషల్ మీడియా లో ఎవరు ఎలాంటి పోస్టు పెట్టారు వారిని ఎలా ఇబ్బందులు పెట్టాలి అనే వాటిపైనే ప్రభుత్వ పాలన సాగుతోంద ని దుయ్యబట్టారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కలియుగ జ్యోతిరావు పూలే అని ఆయన అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ రసూల్, చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి,బ్యాటరీల ప్రసాద్, రెడ్డి సంఘ అధ్యక్షుడు సురేంద్ర నాథ్ రెడ్డి సోఫాల వీర, కోళ్ల భాస్కర్, సంపత్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

### మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, మరియు అమ్మకాలకు సంబంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్ మార్కెట్‌ను కాకినాడ నగరంలో గురువారం ఉదయం ప్రారంభించారు. కాకినాడ నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవ కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను టీపీఆర్వో కె.శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మెప్మా సీఓలు, సెల్లర్ పాయింట్ డీఆర్‌పీ అమృత కల్యాణి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ప్రదర్శించారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్‌ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.



# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ కై ఏఐటియుసి ఉద్యమ పోరాటం

### ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

### కనీస వేతనాలు 36,500 అమలు చేయాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర నేత రావులపల్లి రవీంద్రనాథ్ డిమాండ్......

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ కాకినాడ జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం కాకినాడలో స్థానిక స్థానం మూర్తి నగర్ లో గల పి.ఆర్ భవన్ లో పెద్ది రెడ్ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ హాజరయ్యారు. రవీంద్రనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆప్కాస్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 36,500 రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ బోర్డుని యధావిధిగా కొనసాగించాలని, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్టించుకోవడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ, సివిల్ సప్లై హమాలీ, మెడికల్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా కుదించడం వల్ల పరిశ్రమంలో యూనియన్లు పెట్టుకునే హక్కులు గాని, కనీస వేతనం అమలు కానీ, పనివేళ్ల సమయపాలన సక్రమంగా అమలయ్యే హక్కులను కోల్పోయే పరిస్థితి లేబర్ కోడ్ తీసుకొస్తున్నారని, కార్మికులకు ప్రమాదకరమైన, అతి దుర్మార్గమైన ఈ నాలుగు లేబర్ కోడ్స్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు. పాలన మారిన ప్రభుత్వ విధానాలు మారలేదని, కార్మికుల పరిస్థితి పెనం పై నుండి నేరుగా పొయ్యిలో పడ్డ చందంగా మారిందని, గత ప్రభుత్వానికి కన్నా ఈ ప్రభుత్వం అత్యంత దారుణంగా ఉందని అధికారంలో రాగానే వాలంటరీలను తొలగించారని, ప్రభుత్వం మద్యం అమ్మిన ఎంప్లాయిస్ ను తొలగించారని, రాజకీయ కక్ష సాధింపులు చేస్తూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆటో,హమాలీ, వీధివిక్రదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల్లో రిటైర్మెంట్ అయినా లేదా సాధారణ మరణం చెందిన వారి స్థానంలో వారి కుటుంబీకులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆయన అన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల జిల్లా మహాసభలో త్వరలో జరుగుతామని, కాకినాడ జిల్లా ఏఐటీయూసీ జిల్లా మహాసభ జనవరి చివరినాటికి జరుగుతామని కార్మికుల సమస్యలపై వారి శ్రేయస్సు కొరకు నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కే బోడకొండ, బొబ్బిలి శ్రీనివాసరావు, బొత్స శీను, పప్పు ఆదినారాయణ, కేశవరపు అప్పలరాజు, ఎస్ రామకృష్ణ, వెలుగుబంట్ల శ్రీనివాసరావు, నాయక్, తుపాకుల లక్ష్మీనారాయణ, కన్నా, బంగారు రాజేష్, రామయ్య, మోహన్, సోంబాబు, అనిల్, అన్నవరం,తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

**రాష్ట్ర రోడ్లుడ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మల్లకాటిపల్లెలో "గుంతల రహిత రోడ్ల" కార్యక్రమంలో భాగంగా రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభించారు**

ప్రజా భూమి ఒంటిమిట్ట:





రాష్ట్ర వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు %ు% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఒంటిమిట్ట మండలం మల్లకా టిపల్లెలో పాట్‌హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం (గుంతల రహిత రోడ్ల)లో బాగంగా ఆర్ అండ్ బి అధికారుల తో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రోడ్ల మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు. అనంతరం రూ 4.9 లక్షలతో మల్లకాటి పల్లి నుండి బెస్తవారిపల్లి వరకు 11 కిలోమీటర్ల మేర చేపట్టిన రహదారుల మరమ్మతుల పనులను ప్యాచ్ వర్క్ పనుల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలమయంగా మారడంతో, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర రహదారుల మరమ్మత్తుల పునర్నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ 860 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్లు మరియు భవనాల, పరిశ్రమల, పర్యాటక శాఖలను మరియు వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేశారని వాటిని గాడిలో పెడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు అందరూ నష్టపోయార న్నారు. పి పి.పి మోడల్ లో రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం మూడు వేల కోట్లు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే భారత్ మాల కార్యక్రమంలో భాగంగా రూ 28 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా మొత్తంగా దాదాపుగా రాష్ట్రంలో రహదారులన్నింటికీ 70 వేల కోట్లతో మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాం న్నారు. మొదటగా వృద్ధాప్య పెన్షన్లను 4000 కి పెంచి ఒకటో తేదీన ఇంటింటికి పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే మహిళలకు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను దీపావళి నుంచి మొదటి విడతగా మంజూరు చేయడం జరిగింద న్నారు. దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరికీ అందివ్వడం జరుగుతుందన్నారు.

జిల్లాలో మొదటి దశలో 110 పనులకు గాను జిల్లాకు 15.97 కోట్లు నియోజకవర్గాల వారిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 657.635 కిలోమీటర్లు మేర రహదారుల్లో గుంతలను పూడ్చడం జరుగుతుందని తెలిపారు ఇప్పటివరకు 15 శాతం పనులు పూర్తి అయ్యాయని డిసెంబర్ చివరినాటికి పనులన్నీ పూర్తవుతాయని ఆయన తెలిపారు.

రెండో దశలో 169 పనులకు గాను రూ 22.08 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు ఇందులో 830.47 కిలోమీటర్ల మేర రహదారులకు ఏర్పడిన గుంతలను పూరుస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని వీటిని వచ్చే సంక్రాంతి లోపల పూర్తి చేసి గుంతల రహిత రాష్ట్రంగా మారుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో కడప ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వర రెడ్డి,కడప ఆర్ అండ్ బి ఈ ఈ మాధవి,ఆర్డీవో ఇన్చార్జి వేంకటపతి, డీ.ఈ శేక్షావల్లి , ఏ.ఈ గంగి రెడ్డి, తహసీల్దార్ రమణమ్మ,ఒంటిమిట్ట మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, సిద్ద వటం మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్యఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించి న కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాభూమి, కడప సిటీ:



గురువారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఎన్‌డి విజయజ్యోతి ఆధ్వర్యం లో ఆయన విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, జ్యోతిరావు పూలేను గొప్ప సామాజిక సంస్కర్తగా కొనియాడారు. ఆయన కుల వివక్ష,అంటరానితనానికి వెతిరేకంగా పోరాడి,బడుగు, బల హీన వర్గాలకు హక్కులు కల్పించారని,మహిళలకు విద్యా అవకాశాలు అందించారని చెప్పా రు. విద్య లేకుండా జ్ఞానం ఉండదు, జ్ఞానం లేకుండా నైతిక విలువలు ఉండవు,నైతిక విలు వలు లేకుండా అభివృద్ధి సా ధ్యం కాదు, అభివృద్ధి లేకుండా సంపద రాదు. సమాజంలోని దిగువ తరగతులు సరైన విద్యను పొందినప్పుడే ఈ అంశాలు సాధ్యమవుతాయి. నిజమైన వి ద్య సాధి కారతను ఇస్తుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్ర మంలో యువజన కాంగ్రెస్ రా ష్ట్ర ఉపా ధ్యక్షులు సుశీల్ కు మార్,చిన్న కుళ్లాయప్ప, సయ్యద్ సలావుద్దీన్,కదిరి ప్రసా ద్ గౌడ్, మామిళ్ళ బాబు, గౌస్ పీర్,పి.డి.సంజయ్ కాంత, హరి ప్రసాద్, గఫార్, చందు, చక్రి, శ్రీకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

## నేడు పలుచోట్ల విద్యుత్ కు అంతరాయం
### - జేఈ. దినేష్ కుమార్

ప్రజాభూమి, వేంపల్లె

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు వేంపల్లె పట్టణంలో పలుచోట్ల విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని జేఈ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్, బాయ్స్ హైస్కూల్, ఎస్సీ కాలనీ, టీటీడీ కళ్యాణమండపం, చైతన్య స్కూల్, కాపు వీధి, మెయిన్ బజార్ , పంచాయతీ ఆఫీస్, బిడాల మిట్ట లోని ప్రాంతాల్లో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు విద్యుత్తు ఉండదని జేఈ తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు..

## సాయినాధునికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలో సాయినాధునికి మురళి స్వామి కార్తీక మాస గురువారాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవాప్రత్యేక స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరింపజేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. రాత్రికి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే 134 వ వర్దంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 134 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భం గా ఆయనమాట్లాడుతు సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. భారతదేశంలో కుల వివక్ష కు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడు అన్నారు. ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న , పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడు అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని తెలిపారు..పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనాలో ప్రారంభించారు అన్నారు. ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే,తద్వారా తన సమాజం అభివృద్ధి సాధ్యమ ని పూలే భావించారు అన్నారు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపారు అన్నారు. 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, శంకరరెడ్డి, జయచందర్ రెడ్డి, తధితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా పై బీజేపీ ది పలాయన వాదం
### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హెూదా పై బీజేపీ ది పలాయన వాదం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మండిపడ్డారు. గురువారం మీడియా సమావేశం లో తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సంజీవిని లాంటిదని, భిక్ష కాదు, మన హక్కు అని పేర్కొన్నారు. ప్రత్యేక హెూదా మౌఖిక హామీ మాత్రమే అని, రాత పూర్వక హామీ కాదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హైకోర్టులో వాదించడం సిగ్గు చేటు, పలాయన వాదమని అని తులసి రెడ్డి మండిపడ్డారు. 2014 ఫిబ్రవరి 20 వ తేదీన ఆనాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ రాజ్య సభలో ఆంధ్ర ప్రదేశ్ లో 5 సంవత్సరాల పాటు ప్రత్యేక హెూదా అమలు చేస్తామని ప్రకటన చేయగా సభ ఏకగ్రీవంగా ఆమోదించిందని గుర్తు చేశారు. 2014 మార్చి 1 వ తేదీన కేంద్ర మంత్రి వర్గం రాతపూర్వకంగా తీర్మానం చేసి అమలు చేయమని ప్రణాళికా సంఘాన్ని ఆదేశించింది. మా కృషి వల్ల 5 ఏళ్ల అమలు హామీ వచ్చింది. బిజెపి అధికారంలోకి వస్తే మరో 5 ఏళ్లు పొడిగిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో రాత పూర్వకంగా పేర్కొందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు 10 ఏళ్లపాటు ప్రత్యేక హెూదా అమలు చేస్తామని తిరుపతి ఎన్నికల సభలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా నరేంద్ర మోడీ చెప్పారు. ఇప్పుడు రాతపూర్వక హామీ ఇవ్వలేదని సాకులు చెప్పడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హెూదా రావాలి. ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలి అని తులసి రెడ్డి అన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వేమా రాజా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు
### ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి:సీపీఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోని ప్రజ లపై విద్యుత్ భారాన్ని మొపొద్దని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, కేశవ, డిమాండ్ చేశారు. గురువారం పోరుమామిళ్ల లోని విద్యుత్ ఏడీఈ చంద్రకి వినతి పత్రం అందించి, ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని మొపొద్దని, గ్రామాల్లో స్మార్ట్ మీటర్లు బిగించొద్దని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంరాష్ట్రంలో పేద మధ్యతరగతి కుటుంబాలపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 6,072 కోట్ల రూపాయలు అదనపు భారము మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వాల తీరు మార్చుకోకపోతే పేద ప్రజల కోసం ఉద్యమం తప్పదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలహామీనినిలబెట్టు కొని, పేద ప్రజలకు భారం మోపద్ద ని, ఇంకా అమలులోకి రాకముందే అంతకు రెట్టింపు భారాన్ని అదనం గాప్రజలపైమోపటం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందుమేము అధికారంలోకివచ్చా క విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తామ ని చెప్పిన కూటమి ప్రభుత్వంమాట తప్పిందని, ప్రజలను మోసగించింద ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని,సర్దుబాటు చార్జీల బాదుడును అపాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ భారా లు ఎలా మోపుతుందో వివరిచారు మొత్తం రూ.17 వేల కోట్ల భారం ప్రజల పైమోపేందుకు కూటమిప్రభు త్వం సిద్ధమైందన్నారుఈ భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు 2022-23 వాడుకున్న విద్యుత్ ను ఆనాటికి ఇంధనపు చార్జీలు నేడు వేసి ప్రజలకు కూటమి ప్రభు త్వం కరెంట్ షాక్ ఇస్తుందన్నారు. ప్రభుత్వ కరెంట్ ప్లాంట్ జెన్కోనుండి విద్యుత్ ఇస్తే తక్కువ ధరకు, నాణ్యమైన కరెంట్ అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరలకు మార్కెట్ లో కరెంట్ కొనుగోలు చేస్తుందన్నారు. దాని వలన ప్రజల పై భారం పడుతుందన్నారు. ఈ భారాలను ప్రభుత్వం ఉపసంహా రించుకోవాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చి న వాగ్దానాన్ని నిలుపుకోవాలన్నారు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో పాటు అన్ని రకాల పన్నులు పెరిగియన్నారు. దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడు తున్నారన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలుఉపసంహరించుకోవాలి,వచ్చే భారాన్ని ప్రభుత్వమే భరించా లని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల పై కోట్ల భారాన్ని అపాలన్నారు. లేని పక్షం లో సిపిఐ పెద్ద ఎత్తున పోరాటానికిసిద్ధం అవుతుందన్నారు. ఈకార్యక్ర మంలో సీపీఐనాయకులు చెన్నయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు పేరయ్య, సాఫా, శ్రీనివాసులు, ఇమామ్, యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించండి
### మంత్రిని కోరిన టిడిపి నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఆర్ అండ్ బి రోడ్డు ప్రారంభోత్సవానికి రాష్ట్ర రోడ్ల భవనాల పెట్టుబడుల శాఖ, మౌలిక సదుపాయాల శాఖ, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఒంటిమిట్టకు రావడంతో ఈయన రాకతో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట టిడిపి సీనియర్ నాయకులు కల్లుగీత మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు మీరు అందించండి అని మంత్రి గారిని కోరారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గడచిన నాలుగు సంవత్సరాలుగా ఒంటిమిట్ట మండలంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని జగన్ రెడ్డి ప్రభుత్వ అసమర్థ పాలనకు మరియు అప్పటి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒంటిమిట్ట చెరువు నిర్వహణ ఖర్చులను కూడా మంజూరు కాకపోవడంతో ఒంటిమిట్ట చెరువుకు నీరు నింప లేకపోయారని మంత్రికి మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య మంత్రికి వివరించారు . 11 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే శాశ్వత ప్రాతిపదిక పైన ఇనుప గొట్టాలతో పైపులైను నిర్మాణం జరుగుతుందని ఒంటిమిట్ట మండలంలో తద్వారా ఒంటిమిట్ట మండలంలో శాశ్వతంగా కరువు నివారణ జరుగుతుందని తెలిపారు 11 కోట్లు ఖర్చు చేస్తే సుమారు 5000 ఎకరాల్లో ఏడు గ్రామ పంచాయతీల పరిధిలో పంటలు సాగుతాయని కొమర వెంకట నరసింహ వివరించారు. రైతుల తీవ్రమైన ఈ సమస్యను ముఖ్యమంత్రి గారికి వివరించి నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీతో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, బొడ్డే లక్ష్మీనారాయణ,రఘురాం రెడ్డి, దిలీప్,శ్రీహరి,టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోండి
### అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి పులివెందుల టౌన్

ఆంధ్ర ప్రగతి గ్రామీణబ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు నందు అన్ని డిజిటల్ సేవలు సౌకర్యం కలదన్నారు . రూపే కార్డ్ సదుపాయం కూడా ఉందని ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ఉన్నాయన్నారు. ఏ బ్యాంకు ఖాతాదారుడైన మా బ్యాంకు వ్యాపార ప్రతినిధి వద్ద ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు జరుపుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఇలా ఎన్నో ఆకర్షణమైన పథకాలు ఉన్నాయని తెలిపారు. ఖాతాదారుల శ్రేయస్సు తమ ప్రధాన ఉద్దేశం అన్నారు. టర్మ్ డిపాజిట్లపై తమ బ్యాంకు అధిక వడ్డీ అందిస్తుందన్నారు. బ్యాంకు నందు అన్ని రకముల రుణ సౌకర్యం కలదన్నారు. అగ్రికల్చర్ లోన్స్ డైరీ లోన్స్ ఎడ్యుకేషన్ లోన్ కార్ లోన్ హౌసింగ్ లోన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికలజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మేడా వెంకట గణేష్, అధ్యాపకులు రామచంద్రారెడ్డి, రామయ్య, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ...మనందరి బాధ్యత
### సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట లో గురువారం ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగిందని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపూతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త చిలకమ్మ,ఆశాకార్యకర్తలు రామీజా,రామాంజులమ్మ పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనకు ఫాగింగ్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు దోమల నివారణ చర్యల్లో భాగంగా పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని చెన్నారెడ్డి కాలని సచివాలయం పరిధి నందు ఫాగింగ్ చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమం ప్రతి రోజు ఒక సచివాలయం పరిధి లో చేపట్టడం జరుగుతుందని కమిషనర్ రాముడు తెలియజేశారు.

## నేడు వీరభద్రాలయంలో హుండీ లెక్కింపు

ప్రజా భూమి, లేపాక్షి:
శిల్పకళా రామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు హుండీని లెక్కిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్, సభ్యులు, గ్రామ పెద్దలు హాజరుకావాలని కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు కొండూరు విద్యార్థి ఎంపిక




ప్రజాభూమి, లేపాక్షి
మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లోహిత్ అనే విద్యార్థి జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, పిడి శివకుమార్లు తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు తిరుపతి మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 బాలుర విభాగంలో లోహిత్ బేస్బాల్ పోటీల్లో పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా తరపున లోహిత్ క్వార్టర్ ఫైనల్ లో పాల్గొన్నారు. ఆ బేస్ బాల్ పోటీల్లో లోహిత్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ పోటీల్లో లోహిత్ ఒక హోమర్ కొట్టి సెలెక్టర్ల దృష్టిలో పడ్డారు. దీంతో లోహిత్ జాతీయ స్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబరు 19 నుండి 22 వరకు చత్తీస్గఢ్ రాష్ట్రంలోని బిలాస్పూర్ లో జరిగే జాతీయస్థాయి పోటిల్లో లోహిత్ పాల్గొంటారు. జాతీయస్థాయిలో కూడా లోహిత్ రాణించాలని ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు , పిడి శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అతనిని అభినందించారు.

## సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే



ప్రజాభూమి, హిందూపురం టౌన్
లింగ వివక్ష, జాతి వివక్ష లేని సమసమాజ స్థాపనకు పరితపించి తన జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అంటూ వక్తలు కొనియాడారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక సూగూరు గేట్ లో ఉన్న విగ్రహానికి లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహనీయుడు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధైర్యశాలి, సామాజిక ఉద్యమకారుడిగా పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి కోసం కృషిచేసి జాతిని మేల్కొల్పేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మనోజ్ జూలియట్ శామ్ బాబు, ప్రభుల శివ, జానీ, జాన్ బెన్ని, బాల రాజు, శివ కుమార్, లోకేష్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు మురళీమోహన్, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి
### - ఎంపీడీవో బుల్లె విజయలక్ష్మి



ప్రజాభూమి, రాప్తాడు
గోకులం షెడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి అందుబాటు లోకి తీసుకురావాలని ఎంపీడీవో బుల్లె విజయలక్ష్మి ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. గురు వారం మండల పరిధిలోని బండ మీద పల్లి గ్రామంలో ఎన్ఆర్జి ఎస్ పథకం ద్వారా నిర్మిస్తున్న గోకులం షెడ్లను ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించారు. ప్రభుత్వం పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రాయితీలో గోకు లాలను నిర్మిస్తోందని రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఏపీవో సావిత్రి , మురళి ఈసీ టి ఏ పరంధామ ఉపాధి హామీ సిబ్బంది సుధాకర్ ,షేక్ బిబి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురి దుర్మరణం



ప్రజాభూమి,హిందూపురం టౌన్
హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమ కుంట చెక్ పోస్ట్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందారు. ఇందుకు సంబంధించి వివరాలు లా ఉన్నాయి. హిందూపురం పట్టణంలోని త్యాగరాజు నగర్ కు చెందిన పవన్ కుమార్ (23), గాజుల వీధికి చెందిన షేక్ దాదా పీర్ (36) పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో కర్ణాటక విదురాశ్వర్థం వెళ్లి తిరిగి వస్తుండగా తూమకుంట చెక్ పోస్టు వద్ద హిందూపురం వైపు నుండి వెళుతున్న ట్రాక్టర్ ను ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే హిందూపురం రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా తమ కుటుంబ సభ్యులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బాధ్యత కుటుంబాలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహాలను చూసి తీవ్రంగా రోదించారు.

## సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి
### -ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
### - డెలిగేట్ చైర్మన్ బలరామిరెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని డెలిగేట్ చైర్మన్ బలరామిరెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని 43 వ సచివాలయాన్నిన చైర్మన్ బలరామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించడంతోపాటు ఉద్యోగుల హాజరు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా ప్రతిరోజు సచివాలయానికి వచ్చి హాజరు పట్టికలో సంతకాలు చేసిన తర్వాత నిర్దేశించిన పనులను చేపట్టాల్సి ఉంటుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలందరికీ మౌలిక సదుపాయాల కల్పన పై దృష్టి



సారించాలని తెలిపారు. సచివాలయ పరిధిలో సమస్య పరిష్కారం కానిపక్షంలో తన దృష్టికి తీసుకురావాలని చైర్మన్ బలరామిరెడ్డి సూచించారు.

## కార్మికుల పోరాట విజయం
### -కార్మిక కుటుంబానికి పూర్తిస్థాయి నష్టపరిహారం అందజేత



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మండలం గోళ్లాపురం పారిశ్రామిక వాడలో %ూా%1 ఇస్పాట్ స్టీలు పరిశ్రమలో గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన జరిగిన ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న వలస కార్మికుడు, బీహార్ రాష్ట్రానికి చెందినటువంటి సోమనాథ్ మహతో అను కార్మికుడు మృతి చెందాడు. అప్పట్లో యాజమాన్యం మృతుడి భార్యకు రూ. 7.50 లక్షలను నష్టపరిహారంగా ఇచ్చి చేతులు దులుపుకోవడం జరిగింది. ఆ విషయాన్ని తెలుసుకున్న తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ ఇది అన్యాయమని మృతుడికి చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు, కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా కార్మిక శాఖ కేసు నమోదు చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకొని చట్ట ప్రకారం పరిహారాన్ని గురువారం మృతుడి తల్లి శారదా దేవి పేరు మీద రూ.1,05,175/- చెక్కు, అలాగే కుమార్తె శాలు కుమారి కి రూ.1,60,078/-, కుమారులు నితీష్ కుమార్ పేరిట రూ.1,60,078/-, అభిషేక్ కుమార్ పేరిట రూ. 1,60,078/- ఫిక్స్ డ్ డిపాజిట్లు చేసిన బాండ్లను అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సూర్యనారాయణ కార్మిక నాయకులు రవికుమార్ కు అందజేశారు. కార్మిక నాయకులు చేసిన పోరాటాల ఫలితంగా బాధిత కుటుంబానికి అదనపు పరిహారం రూ.5,85,409/- ఇప్పించినట్లు కార్మిక సంఘం నాయకులు రవికుమార్ తెలిపారు. దీని ద్వారా సంబంధిత కార్మిక కుటుంబానికి మొత్తం రూ.13,35,409/- పూర్తిస్థాయి పరిహారం అందినట్లు చెప్పారు. కాగా ఇతర రాష్ట్రం నుండి పొట్ట కూటి కోసం వచ్చిన తమ కుటుంబానికి అండగా నిలిచి అదనంగా పరిహారం ఇప్పించిన కార్మిక నాయకులకు బాధిత కార్మికుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్ధగిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన మైనార్టీలు



ప్రజాభూమి, హిందూపురంటౌన్
రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ గురువారం హిందూపురంలో పర్యటించారు. ఈ సంద ర్భంగా మైనార్టీలు పట్టణంలోని జామియా ఆశ్రఫుల్ ఉల్ ఉలూమ్ మద్రాసాలో ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ జబ్బార్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, మౌలానా ముస్తాక్ అహ్మద్ ను ఘనంగా సన్మానించారు. అదే విధంగా అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కు సన్మానించి, టిప్పు సుల్తాన్ షహీద్ జాతీయ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ, మౌలానా ముస్తాక్ అహ్మద్ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో, సామాజిక సేవా కార్యక్రమాల్లో, శాంతి సామరస్య కార్యక్రమాల్లో నిరంతరం చైతన్య పరుస్తూ ఉద్యమిస్తూ సేవలు చేశారన్నారు. ఈ సేవలకు గుర్తింపుగా జాతీయ సేవా పురస్కారం అందించామన్నారు. అదే విధంగా పట్టణంలోని బాలకృష్ణ నివాసం వద్ద టిడిపి మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో మౌలానా ముస్తాక్ అహ్మద్ ను ఘనంగా సన్మానించారు. మద్రాసాలో జరిగిన కార్యక్రమంలో హ్యూమనిజం సామాజిక సేవా అధ్యక్షుడు అజ్మతుల్లా ఖాన్, అహలే హారీస్ జమాత్ అధ్యక్షుడు మౌలానా ఉస్మాన్, జమియతుల్ ఉలమా ఏ హింద్ అధ్యక్షుడు మౌలానా ముఖ్తర్ అహ్మద్, మౌలానా ఇస్మాయిల్, ఖాజీ అన్సార్, మౌలానా సమీవుల్లా, మౌలానా రిజా ఉర్ రహమాన్, హాఫీజ్ షఫీ 5, బిలాల్ అమీన్, జబీ తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాబా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కౌన్సిల్ సమావేశం నిర్వహణకు సమాయత్తం
### -30న కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం - డెలిగేట్ చైర్మన్ బలరామిరెడ్డి



ప్రజాభూమి, హిందూపురంటౌన్
హిందూపురం పురపాలక సంఘం చైర్మన్ ఎంపిక జరిగి 15 రోజులు గడుస్తున్నా సర్వ సభ్య సమావేశం నిర్వహించక పోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారి అభివృద్ధి జాడ లేక పోయింది. గత ఆగస్టు మాసంలో అప్పటి చైర్ పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆమె మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేయడంతో అప్పటినుండి కౌన్సిల్ సమావేశం జరగలేదు. దీంతో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు లేక అటు అధికారులు ఇటు కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. దీనికి తోడు మూడు నెలల లోపు ఖచ్చితంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించాల్సి ఉండడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైస్ చైర్మన్ బలరామిరెడ్డిని డెలిగేట్ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సమావేశం నిర్వహణపై తీవ్ర జాప్యం నెలకొంది. దీనిపై డెలిగేట్ చైర్మన్ బలరామిరెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి నిధుల మంజూరు ఆటంకం కాకూడదన్న ఉద్దేశంతో అధికారులతో చర్చించారు. కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడానికి అవ సరమైన చర్యలను చేపట్టాలని సూచించారు . ఈ సందర్భంగా డెలిగేట్ చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సర్వ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమా వేళ దానికి అన్ని పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ అధికారులు హాజరు కావాలని కోరారు.

## అణగారిన వర్గాల విద్యాప్రదాత జ్యోతిరావ్ పూలే
### -వైసిపి నాయకులు వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురంటౌన్
సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సం స్కర్త, విద్యా ప్రదాత మహాత్మ జ్యోతిరావ్ పూలే అని నియోజకవర్గ వైసిపి నాయకులు వేణురెడ్డి పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం జిల్లా అద్యక్షులు లోకేష్, కౌన్సిలర్లు మల్లికార్జున, శివ, నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**బీఎస్పీ ఆధ్వర్యంలో....**

బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో విద్యా ప్రదాత జ్యోతిరావ్ పూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత నాయకులు పూలే చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సంఘ సంస్కరణ కోసం చేసిన సేవలు, పోరాటాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరి కుమార్, సుబ్బ రాయప్ప, గోపాల్, గంగాధరప్ప, చిరంజీవి, పరమేష్, గంగప్ప, సతీష్, సోముశేఖర్, నరసింహ మూర్తి, అనిల్, రవి కుమార్, ఆది తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రాముని సన్నిధిలో కడప డిఈఓ



ప్రజా భూమి ఒంటిమిట్ట:
ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం ను కడప జిల్లా డీఈవో మీనాక్షి గురువారం దర్శించుకున్నారు. వారు సీతా రామ లక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు ఆలయ విశిష్టతను వారికి వివరించారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంఈఓ జి వెంకటసుబ్బయ్య, ఎమ్మార్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్పీ ని కలిసిన కలసపాడు చర్చి కమిటీ సభ్యులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:
మైదుకూరు డిఎస్పి ని కలిసిన కలసపాడు ఎస్పీజి చర్చి కమిటీ సభ్యులు కలసపాడు పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 137వ వార్షికోత్సవమునకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ని తిరునాళ్ళకు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతిష్ఠ పండుగ కు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. మరియు సన్మానించారు. చర్చి గురువులు రెవరెండ్. మద్దెల. ఆనంద్ బాబు, రెవరెండ్. సింగమాల ఆశిష్ గాబ్రియేల్ బాబు, ఎం.శ్రీనివాస్ పాల్, కారు.జె.ప్రవీణ్ కుమార్ (చిన్ను),ఎస్.ప్రవీణ్ పాల్గొన్నారు.



## ఘనంగా అభయ ఆంజనేయ స్వామీ విగ్రహ ప్రతిష్ఠ



ప్రజాభయామి,వేముల
వేముల మండలంలోని స్థానిక గొందిపల్లె గ్రామపంచాయతీలోని చిన్న గొందిపల్లె లో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పుజారులు గడియారం కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు భాగంగా గణపతి పూజ, స్వస్తివాచనం, పంచగా వ్యప్రాసనం, మేళన, ఆచార్యది రూత్విక్ గరణం, వాన కుల స్థాపన, వన గ్రహ, వాస్తు మండల ఆరాధన, యంత్రానికి ఏకవార రుద్రాభిషేకం , నవగ్రహ మూలమంత్ర హోమము తదుపరి పూజలను విగ్రహ గర్తన్యాసం యంత్ర ప్రతిష్ట అనంతరం విగ్రహ ప్రతిష్ట జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, తెదేపా పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి ,జెడ్పిటిసి కోగోటం వెంకట భయపు రెడ్డి ,ఎక్స్ పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి ,గొందిపల్లె సర్పంచ్ నారాయణమ్మ , సింగల్ విండో ఈశ్వరయ్య ,పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,ఎస్సై ప్రవీణ్ కుమార్ , ఈ ఓ పి ఆర్ డి పద్మావతి , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ట రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం అలాగే కోలాటం, సాసవల చిన్నమ్మ కథ వంటి కార్యక్రమాలను నిర్వహించగా గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,చుట్టుపక్కల ప్రజలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677